



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 3 సంచిక: 295, పేజీలు - 08

మంగళవారం, ఫిబ్రవరి 6, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# అంతులేని మోసాలకు నిలయాలు పెట్రోలు బంకులు



- బంకుల్లో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి
- మీటర్ల ట్యాంపరింగ్ తో వాహనదారుల జేబులకు చిల్లులు
- జాడేలేని పర్యవేక్షక సిబ్బంది, అధికారులు
- బంకుల్లో కనీస వసతులు శూన్యం
- భాధ్యత మరిచిన సంబందిత అధికారులు
- ప్రభుత్వ నిభందనలను పాటించని బంకుల యాజమాన్యాలు

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ఉరుకుల పరుగుల జీవితంలో కాలంతో పాటు పరుగులు పెట్టేందుకు మనకు ఉన్న అవకాశం వాహనాల వినియోగం. సమయం భావం వల్ల అన్ని వర్గాల ప్రజలకు వాహనాల వినియోగాన్ని తమ జీవితాలలో భాగంగా మలచుకున్నారు. అయితే తమ వాహనాలకు
సరిపడు పెట్రోల్, డీజిల్ కోసం పెట్రోలు బంకులకు ఎంత మోతాదులో కావాలో చెప్పి పెట్రోల్, డీజిల్ పోయించుకుంటారు. అయితే పెట్రోల్ డీజీల్ పోసేటప్పుడు అక్కడి సిబ్బంది, యజమాన్యం చేసే మోసాలు చెప్పనలవి కాదు. పెట్రోలు డీజీల్ పోసేముందు మీటర్‌ను గమనించకపోతే మోసపోయినట్టే. బంకుల్లో మీటర్‌లపై ఓ కన్నేసి ఆ మీటర్ పని చేసే తీరుపై అవగాహన పెంచుకోవాల్సి ఉంది. అయితే ఇప్పటికే పెట్రోల్, డీజిల్ డబ్బులకు తగ్గట్టు రావడంపై కొంత మంది ప్రజలు అవగాహన పెంచుకున్నారు. రౌండ్ ఫిగర్ అంటే రూ.50, 100, 150, 200, 500 ఇలా పోయించుకోవద్దనే అవగాహనకు వచ్చారు. రూ.60, 90, 120, 170, 230 ఇలా పోయించుకుంటున్నారు. అయితే ఇది మంచి పద్ధతి అయినప్పటికి వాహనదారుల తెలివిని గమనించిన బంక్‌ల ప్రస్తుతం అన్ని బంక్ లో అప్‌డేటెడ్ మీటర్లే ఉన్నాయి. గతంలో అయితే రీడింగ్ పది చొప్పున మారుతుండేవి. కొత్తగా వచ్చిన విధానంలో రూ.5 చేరుస్తు మీటర్ తిరుగుతుంది. అంటే 5, 10, 15, 20, 25 ఇలా మీటర్‌లో డబ్బులు మారుతుంటుంది. ఇలా మీటర్‌లలో ఐదు చొప్పున మారే బంక్‌లు కొత్త మీటర్ విధానం అమలు చేస్తున్నాయని గ్రహించాలి. దీని వల్ల మనం వెచ్చించిన నగదుకు తగ్గట్టు ఇంధనం వస్తుంది. రూ.10, 20, 30 కలుపుతు మీటర్ తిరిగితే ఆ బంకుల్లో మోసం జరుగుతుందని గ్రహించాలి. పది రూపాయల చొప్పున మారే బంకుల్లో అసలు పెట్రోల్, డీజిల్ విక్రయాలలో భారీ మోసం జరుగుతుందని వినియోగదారులు గ్రహించాలి. ఇప్పటికి ఇలాంటి మోసాలు పాత పెట్రోల్ బంకుల్లో యదేచ్చగా జరుగుతున్నాయి. కొత్త విధానం అమలు చేస్తున్న బంకుల్లో మోసం జరగడం లేదు. అందుకే బంకులకు వెళ్లినప్పుడు మీటర్‌లో పది చొప్పున కాకుండా ఐదు చొప్పున మీటర్ తిరిగేలాంటి బంకుల్లో డీజీల్, పెట్రోలు పోయించుకోవచ్చు. దీనిపై పెట్రోల్ బంకుల్లో జరుగుచున్న మోసాలపై ఇతరులకు అవగాహన కల్పించి అప్‌గ్రేడ్ అయిన బంక్‌ల వద్దనే పోయించుకుంటే చెల్లించే నగదుకు యజమానులు కూడా జాగ్రత్త పడుతు మోసాలకు పాల్పడేలా మీటర్‌లలో ట్యాంపరింగ్ ఏర్పాట్లు చేసుకుని యద్దేచ్చగా మోసాలకు పాల్పడుతున్నారు.
ఇవన్నీ కాకుండా అసలు పెట్రోల్ బంక్ యాజమాన్యాలు చేసే మోసాలకు చిక్కకుండా ఫుల్ పెట్రోల్, డీజీల్ పొందాలంటే వాహనదారులు అప్రమత్తంగా ఉంటే చెల్లించే నగదుకు తగినంత ఇంధనం వస్తుంది. అదేమిటంటే బంక్‌లపై సిబ్బంది వ్యవహారశైలి, మీటర్ పనితీరుపై అవగాహన పెంచుకోవాలి. తగిన ఇంధనం సొంతమవుతుందని గ్రహించాలి. పెట్రోల్, డీజీల్ వినియోగదారుల అవగాహన కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పెట్రోల్ మోసాలపై కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సూచనలు పాటిస్తే డబ్బుకు తగ్గ ఇంధనం మన సొంతం.

## జాడేలేని పర్యవేక్షక సిబ్బంది..

పెట్రోల్ బంకులలో జరుగుచున్న అక్రమాలపై సంబందిత అధికారుల నిఘా పూర్తిగా కరువైంది. దీంతో బంకుల యాజమాన్యాల వ్యవహారం ఆడిందే ఆట - పాడిందే పాటగా మారింది.
ప్రతి బంకులో పెట్రోల్ డీజీల్ ట్యాంకర్లు అన్లోడ్ చేసేముందే వాటి నాణ్యతను పరీక్షించాల్సి ఉంటుంది కాని కాసుల మహిమతో పర్యవేక్షణకు గ్రహణం పట్టింది. అలాగే మీటర్ల పనితీరును టెక్నికల్ సిబ్బంది చెక్ చేయాల్సి ఉండగా సంబందిత అధికారులకు సోయిలేదు. ప్రస్తుతం కల్తీ పెట్రోల్ డీజీల్ తో వినియోగధారులు అర్థికంగానే కాక వాహణాల రిపేర్లతో తీవ్ర మనోవేధనకు గురవుచున్నారు.

## కనీస వసతులు శూన్యం..

ప్రభుత్వ ఆధేశాల ప్రకారం బంకుల్లో కనీస వసతులైన మంచినీరు, ఎయిర్, మరుగుదొడ్లను విధిగా ఏర్పాటు చేయాలని నిబందనలు ఉన్నను బంకుల యాజమాన్యాలు వాటిని తుంగలో త్రోక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైన్న సంబందిత అధికారులు స్పందించి బంకులపై అకస్మిక తనికీలు చేసి బంకుల్లో జరుగుచున్న అనేక మోసాలను అరికట్టి పెట్రోల్ డీజీల్ వినియోగదారుకు న్యాయం చేయాలని కోరుచున్నారు.

## విశ్వాస పరీక్షలో చంపాయ్ సోరెన్ విజయం

**- బలపరీక్షలో 47 మంది ఎమ్మెల్యేల మద్దతు**



**రాంచీ (ప్రశ్న న్యూస్)** దాదాపు పది రోజులుగా కొనసాగుతున్న ఝార?ండ్ సంక్షోభానికి తెరపడింది. ముఖ్యమంత్రి చంపై సోరెన్ నేతృత్వంలోని జేఎంఎం-కాంగ్రెస్ సర్కారు బలపరీక్షలో నెగ్గింది. సోమవారం జరిగిన ఓటింగ్‌లో చంపై సర్కారుకు అనుకూలంగా 47 ఓట్లు.. వ్యతిరేకంగా 29 ఓట్లు వచ్చాయి. దీంతో హేమంత్ సోరేన్ రాజీనామాతో ఏర్పడిన సంక్షోభం ముగిసిపోయింది.మనీ ల్యాండరింగ్ కేసులో జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. దాంతో జేఎంఎం సీనియర్ నేత చంపై సోరెన్ ఝార?ండ్ ముఖ్యమంత్రిగా శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు.మొత్తం 81 స్థానాలున్న ఝార?ండ్ అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 41. ఝార?ండ్ ముక్తి మోర్చా, కాంగ్రెస్, రాష్ట్రీయ్ జనతా దళ్‌తో కలిపి 47 మంది సభ్యుల మద్దతు చంపై సోరెన్‌కు ఉంది. మెజార్టీ మార్క్‌కు ఎక్కువ

6లో ▶

## పంజాగుట్ట మాజీ సీఐ దుర్గారావు అరెస్ట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పంజాగుట్ట మాజీ సీఐని పోలీసులు అదుపులోకి తీసకున్నారు. పరారీలో ఉన్న దుర్గారావును పట్టుకున్నారు. ఆయన్ను అనంతపురం గుంతకల్ల రైల్వే స్టేషన్ లో తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ లోని ప్రజాభవన్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ కేసులో దుర్గా రావు నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు పారిపోయేందుకు దర్గారావు సహకరించినటలు పోలీసుల విచారణలో తేలింది. దీంతో సీఐ దుర్గారావును హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ సస్పెండ్ చేశారు.

6లో ▶

## ఖమ్మం నుంచి పోటీ చేయండి

**- రేవంత్, భట్టి భేటీ - అరగంటపాటు సమావేశం**
**- పథకాల అమలు, కీలక అంశాలపై చర్చ**



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సుమారు గంటపాటు పలు కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. సోనియాతో భేటీ అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారి మర్యాదపూర్వకంగా సోనియా గాంధీతో సమావేశమైనట్లు తెలిపారు. రానున్న

6లో ▶

## కవితకు ఈడీ సమన్లపై సుప్రీంలో విచారణ

**- ఈ నెల 16కు వాయిదా**



న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ సమన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తుది విచారణ చేపట్టాలని ఆమె తరపు న్యాయవాది కపిల్ సిబల్ కోరగా గతంలో వేర్వేరు కేసుల్లో ఇచ్చిన ఉత్తర్వులు, రికార్డులను పరిశీలించాల్సి ఉందంటూ కేసును ధర్మాసనం ఈ నెల 16కు వాయిదా వేసింది. కాగా, గత విచారణ సందర్భంగా

6లో ▶

## జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**- ఏపీ ప్రభుత్వంపై గవర్నర్ అబ్దుల్ నజీర్ కితాబు**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. శాసనమండలి, శాసనసభను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని.. సామాజిక న్యాయం, సమానత్వం కోసం పని చేస్తోందని అన్నారు. 'బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. నవరత్నాల ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాలు లబ్ధి పొందాయి. పేదరిక 11.25 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గింది. విద్యా రంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు చేశాం. మన బడి, నాడు - నేడు ద్వారా స్కూళ్ల రూపురేఖలు మార్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా సంస్కరణలు తెచ్చాం. పేద పిల్లలకు గ్లోబల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నాం. జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నాం. ఇందు కోసం రూ.4,417 కోట్లు ఖర్చు చేశాం. అమ్మఒడి ద్వారా 83 వేల మంది విద్యార్థులకు మేలు జరుగుతుంది. జగనన్న విద్యా కానుక కోసం ఇప్పటివరకూ రూ.3,367 కోట్లు ఖర్చు చేశాం. డిజిటల్ లెర్నింగ్ లో భాగంగా 8, 9 తరగతుల విద్యార్థులకు 9,52925 ట్యాబ్స్ పంపిణీ చేశాం. వచ్చే

6లో ▶

## రేవంత్ రెడ్డిపై బూతులతో విరుచుకుపడిన బాల్క సుమన్

**- బాల్క సుమన్‌పై క్రిమినల్ కేసులు నమోదు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారత్ రాష్ట్ర సమితి అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌పై ఘాటు విమర్శలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సర్వత్రా విమర్శలు చెలరేగుతున్నాయి. బీఆర్ఎస్ నాయకులు ఆయనపై మండిపడుతున్నారు. నిప్పులు చెరుగుతున్నారు. మాటలదాడికి దిగారు. తాజాగా- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, చెన్నూర్ మాజీ శాసన సభ్యుడు బాల్క సుమన్..

6లో ▶

## జగన్ అర్జునుడు కాదు అక్రమార్జనుడు

**- చింతలపూడి సభలో చంద్రబాబు**




**ఏలూరు (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం వైఎస్ జగన్ ఇటీవల చేసిన అర్జునుడు కామెంట్లపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. జగన్ తాను అర్జునుడితో పోల్చుకుంటున్నారు ముమ్మాటికీ ఏపీ సీఎం అక్రమార్జనుడేనని చంద్రబాబు ఎద్దేవా చేశారు. పులివెందుల కుటుంబ పంచాయతీని రాష్ట్ర సమస్యగా చేయాలని చూస్తున్నారని కేసుల నుంచి బయటపడేందుకు తండ్రి వైఎస్సార్ పేరును ఎఫ్ఐఆర్ లో పెట్టించిన ఘనుడు జగన్ అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన రా.. కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'చింతలపూడి సభ చూస్తుంటే గెలిచేది మనమేనని, ఇందులో అనుమానం లేదనిపిస్తుంది. మరో రెండు నెలల్లో సైకో జగన్‌ను ఇంటికి పంపాల్సిందే. యువత మొత్తం తెలుగుదేశం, జనసేనలోనే ఉన్నారు. మీరు తలుచుకుంటే మన విజయాన్ని ఆపే దమ్ము ఎవరికీ లేదు. ఈ గెలుపు మనకోసం కాదు. ఒక కుటుంబ పెద్ద తాగుబోతు అయితే ఆ కుటుంబం చితికిపోతుంది. రాష్ట్ర పెద్ద సైకో అయితే అంతా సర్వనాశనం అవుతుంది. జగన్ రెడ్డి దిగిపోవడం కాదు ప్రజలే జగన్ ని బరించే స్థితిలో లేరు. రాష్ట్ర ప్రజలను రూ.12 లక్షల కోట్లు

6లో ▶

## రేవంత్ సర్కార్ కూలిపోతుంది

**- విజయసాయిరెడ్డి జోస్యం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** వైసీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మీద విరుచుకుపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలో సోమవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన విజయసాయిరెడ్డి కాంగ్రెస్ పార్టీ టార్గెట్‌గా కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ పాలిట కాంగ్రెస్ పార్టీ విలన్‌గా మారిందన్న విజయసాయిరెడ్డి అశాస్త్రీయంగా రాష్ట్రాన్ని విభజించి తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్ పార్టీకి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయన్న విజయసాయిరెడ్డి వచ్చే ఎన్నికల తర్వాత ఆ పార్టీ పూర్తిగా కనుమరుగు అవుతుందని అన్నారు.ఈ సందర్భంగానే 2029 ఎన్నికల తర్వాత

6లో ▶

# లైన్స్ క్లబ్ అధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేత




మంథని (ప్రశ్న న్యూస్) కల్వచర్లకు చెందిన అసం శంకర్ ఇటీవల ఆనారోగ్యంతో స్వర్గస్తులైనారు అని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఈ రోజు దహన సంస్కరణ కార్యక్రమం కోసం తక్షణ సహాయం కింద 5000 రూపాయలను అందించడం జరిగింది. తదనంతరం వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోల్మురి శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సింగరేణి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ లక్ష్మి నారాయణ లైజర్ ఆఫీసర్ గడ్డం శ్రావణ్ కుమార్ లను సంప్రదించి 3000 రూపాల నిత్యవసర సరుకులను ఆ కుటుంబానికి ఇవ్వడం జరిగింది.లైన్స్ క్లబ్ పేదలకు సహాయం చేయడం లో ముందుంటుందని ,దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా ఎవరైనా సహాయం చేయలనుకొనేవరు లైన్స్ క్లబ్ ను సంప్రదించాలని ప్రెసిడెంట్ మోల్మురి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్స్ దొడ్ల శ్రీనివాస్, సత్తిరెడ్డి, మేకల మారుతి,తీగల శ్రీధర్,ప్రతాప్ రెడ్డి, తిరుపతిరెడ్డి, భూపెందర్, అసం ప్రభాకర్ పాల్గొన్నారు

## ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**గ్రామాలలో త్రాగు నీటి సమస్య రాకుండా చూసుకోవాలి.**
**ప్రత్యేక అధికారులు గ్రామాలలో అందుబాటులో ఉండాలి.**
**ప్రత్యేక అధికారులకు అవగాహన కార్యక్రమం.**



ములుగు (ప్రశ్న న్యూస్) ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, ఫిబ్రవరి 7వ తారీకు నుంచి 15వ తారీకు వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని రాబోయే వేసవికాలంలో గ్రామాలలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో గ్రామాల ప్రత్యేక అధికారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్ ల పదవీకాలం ముగిసినందున తిరిగి ఎన్నికలు నిర్వహించే వరకు గ్రామాలలో ప్రత్యేక అధికారులతో పాలన కొనసాగుతుందని అన్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల విధి నిర్వహణ బాధ్యతలు అభినందనీయమని నూతనంగా వచ్చిన ప్రత్యేక అధికారులకు సహకరిస్తూ గ్రామీణ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో నియామకమైన ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండాలని నూతన చట్టంపై అందరికీ అవగాహన కలిగి వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి . శ్రీజ ప్రత్యేక అధికారులు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య డి ఎం హెచ్ ఓ అప్పయ్య జెడ్పి సీఈవో ప్రసూన రాణి ఎస్సీ డెవలప్మెంట్ ఈ డి తుల రవి మత్స్యశాఖ అధికారి శ్రీపతి ఎంపి డి ఓ లు ఎం పి ఓ లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ములుగు పర్యటన

**స్వాగతం పలికిన జిల్లా ఎస్ పి శబరిష్ .అదనపు కలెక్టర్ శ్రీజ**



ములుగు(ప్రశ్న న్యూస్)సమ్మక్క సారక్క జాతర సందర్భంగా ములుగు జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆర్ టీ సి ఎం డి సజ్జనార్ గట్టమ్మ దేవాలయం ను సందర్శించి అమ్మవారి కి పూజలు చేసిన అనంతరం గట్టమ్మ వద్ద ఆర్ టీ సి బస్సుల రాకపోకల పై జిల్లా ఎస్ పి డాక్టర్ శబరిష్ తో చర్చించారు అనంతరం ఆర్ టీ సి బస్సుల పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి వాహనాల రద్దీ దృష్ట్యా ప్రైవేట్ వాహనాలను క్రమపద్ధతిగా జరపాలని భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్నందున ఆలయ పరిసరాలలో దుకాణాలు రోడ్ మీదకు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ డి ఎస్ పి ములుగు సి ఐ ములుగు ఎస్ ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పుట్టపాకలో హెల్త్ క్యాంప్ను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్.**



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మండలం పుట్టపాక గ్రామంలో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం సందర్శించారు. రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండలంలోని పుట్టపాక గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ఫీవర్ క్యాంపుని సందర్శించి, అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మంథని మండల బీసీ సెల్ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ ఐలి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నాయకులు ముప్పిడి సురేష్, రేపాక శ్రీకాంత్ తదితరులు

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ బీఆర్ఎస్ బస్తి అధ్యక్షులు ముక్తర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తుందని, ప్రజా పాలనకు నిదర్శనంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలైన ఆరు గ్యారంటీలు ప్రతి ఒక్కరికి అందుతాయని, కాంగ్రెస్ పార్టీ అందరికీ న్యాయం చేసే పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమలో సీనియర్ నాయకులు సయ్యద్ గౌస్, నియోజకవర్గ నాయకులు మహిపాల్ యాదవ్, మాదాపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ నగేష్ నాయక్, మునఫ్ ఖాన్, ఇస్మాయిల్, సాజిద్, జఫ్ఫార్, ఆనంద్ సింగ్, మహేష్, మెయిన్, మహిళలు పాల్గొన్నారు.

## యాదవ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

**మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన యాదవ సంఘం నాయకులు**



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని మండలం ఎక్లస్ పూర్ గ్రామంలో యాదవ సంఘం భవన నిర్మాణానికి సోమవారం యాదవ సంఘం నాయకులు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు యాదవ సంఘం భవనానికి సిడిపి నిధుల ద్వారా నాలుగు లక్షల రూపాయలు కేటాయించినట్లు ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి పేరవీణ లింగయ్య యాదవ్ తెలిపారు. ఎగ్లాస్పూర్ గ్రామంలో యాదవులు అధిక సంఖ్యలో ఉన్నారనే విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి నిధులు కేటాయించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్యక్రమం ప్రారంభోత్సవానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేరవెన లింగయ్య యాదవ్, సంఘం అధ్యక్షుడు దండిగ సమ్మయ్య చెన్నవీన సదానందం, దండిగ కొమురయ్య, అప్పల బాబు, మాధరవేన రాజయ్య, చెన్నవేన రమేష్, పెరవేణ రాజేష్, ఎంపీటీసీ చైతన్య ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నా విజయానికి సహకరించిన మీ అందరిని మర్చిపోను**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతపూర్ యాదవ సంఘం రూపొందించిన 2024 క్యాలెండర్ ను స్థానిక యాదవ భవనంలో సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్లు బండారి శ్రీవాణి వెంకట్ రావు,బొంతు శ్రీదేవి యాదవ్, యాదవ సంఘం నేత సర్వ బాబు యాదవ్ లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కుల సంఘాలు తమ సామాజిక వర్గం అభివృద్ధి తో పాటు సమాజ సేవలో కూడా పాల్గొనాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ అందించిన యాదవ సోదరులు, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విజయానికి మీరందరూ కృషి చేయాలని, నియోజకవర్గంలో యాదవులకు అన్నివేళలా అండదండగా ఉంటానని, నియోజకవర్గంలో ఉన్న యాదవుల సోదరుల అభివృద్ధికి కృషి చేస్తానని బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు బాలయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్ ,అశోక్ యాదవ్, రఘు యాదవ్, రాజు యాదవ్, నర్సింహా యాదవ్, నరేష్ యాదవ్, బిక్షపతి యాదవ్, బాలరాజ్ యాదవ్, వినోద్ యాదవ్ , పాల్గొన్నారు.

# డబ్బులు రాలేవని గుడ్డు పెట్టడం ఆపేశారు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మూడు నెలలుగా పౌష్టిక ఆహారమైన కోడిగుడ్డును ఇవ్వడం లేదు అల్పాహారం కింద మొక్కుబడిగా ప్రారంభించిన అల్పాహారాన్ని విద్యార్థులకు ఇవ్వడం మానివేశారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహారం ఫస్ట్ జనవరి తేదీ నుండి ఆపివేయడం జరిగింది. ఎందుకని ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డిని ఫోన్ ద్వారా ప్రశ్నించడం వలన మేము అన్ని ఇస్తున్నాము. డబ్బులు కూడా ఉన్నాయి వచ్చినయ్ ఇస్తాము అని చెప్తున్నాడు వంట చేసేవారు మాట్లాడుతూ నిజమే మాకు మధ్యాహ్న భోజనం మూడు నెలలుగా బిల్లులు రావడంలేదని అలాగే అల్పాహారం సంబంధించిన ఒక్క రూపాయి కూడా రాలే మేము పెట్టలే మేం కష్టపడ్డ సొమ్ముతో విద్యార్థులకు భోజనం సామాగ్రికి కూడా మేము బయట అప్పు తెచ్చి చేస్తున్నాము మూడు నాలుగు నెలలుగా డబ్బులు రావడం లేదని వంట చేసేవారు వాపోయారు.

## మల్కాజిగిరి వైపు మురళీధర్ రావు చూపు

**మురళీధర్ రావు కు టికెట్ ఖాయం**
**అంటున్న బిజెపి కార్యకర్తలు**
**మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం పై**
**బిజెపి నాయకుల మధ్య తీవ్ర పోటీ**



మల్కాజగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి భారతదేశంలోని, తెలంగాణ రాష్ట్రంలో మల్కాజిగిరి పార్లమెంటు చాలా పెద్దది. 2019 నాటికి, 3,150,303 మంది ఓటర్లతో మల్కాజిగిరి అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గంగా నిలిచింది. రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులు మల్కాజ్గిరి పార్లమెంటు స్థానంపై ఎన్నో ఆశలు పెట్టుకుని తమకే టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తమ కార్యకర్తలతో పరిచయాలు ఉన్న కుల సంఘ నాయకులతో విరిగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని బిజెపి అధిష్టానం తమకే టికెట్ ఇస్తుందని ప్రచారం చేసుకుంటున్నారు. మల్కాజిగిరి పార్లమెంటు స్థానంపై బిజెపి నాయకులు చాలామంది ఆశతో ఉన్నప్పటికీ, బిజెపి అధిష్టానం మాత్రం మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్ రావుకు టికెట్ ఇస్తుందని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చర్చించుకోవడం హాట్ టాపిక్ గా మారింది. మల్కాజిగిరి నియోజకవర్గం పై మురళీధర్ రావుకు మంచి పట్టుంది. గత నాలుగు సంవత్సరాలుగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రజలందరికీ సుపరిచితుడు. నియోజకవర్గంలో అందరికీ నిత్యం అందుబాటులో ఉంటూ, ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటూ, అన్ని కుల సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తూ, పార్టీలకతీతంగా అందరినీ కలుస్తూ భారీగా మద్దతు కూడగట్టుకుంటున్నాడు. మురళీధర్ రావుకు ఉన్న ప్రజాదరణ చూసి బిజెపి పార్టీ నాయకులు పూర్తిగా సహకరిస్తామంటూ ముందుకొస్తున్నారు. బిజెపి పార్టీ విజయానికి మేమందరం ముందుండి మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంపై బిజెపి జెండాలు ఎగరవేస్తామంటూ తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు.మాజీ మంత్రి ఈటెల రాజేందర్, బిజెపి అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు పన్నాల రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంటు స్థానం పై ఆశలు పెట్టుకున్నారని, పార్లమెంటు నియోజకవర్గంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు మురళీధర్ రావుకు టికెట్ రావాలని అధిష్టానానికి కోరారు. ప్రజలతో సత్సంబంధాలు పెంచుకొని పార్లమెంటు నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ పార్టీ బలోపేతానికి తోడ్పడాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు బిజెపి పార్టీకి ఓటు వేయ్యాలని, కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత మాటలను తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు నమ్మే స్థితిలో లేరని, నరేంద్రమోడీ చేస్తున్నటువంటి సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరుతుండడం, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు వేసి తెలంగాణ రాష్ట్రం నుంచి అత్యధిక స్థానాలను నరేంద్ర మోడీకి అందిస్తామని, మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం పై బిజెపి జెండాను ఎగరవేస్తామని బిజెపి పార్టీ కార్యకర్తలు ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

# బాల్క సుమన్ కాదు.. భారసా బానిస సుమన్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పినపద్దతులు మార్చుకోలేని భారసా పార్టీ.గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి రెండు ఏళ్ళు దాటలేదు, అప్పుడే అద్భుతాలు జరుగుతాయ అంటూ పదేపదే శాసనసభలో చెప్పిన మాటలు పాపం మర్చిపోయారు తెరాస నేతలు.వాస్తవాలు కావాలంటే రికార్డులు తిరగేస్తే నిజాలు బట్టబయలు అవుతాయి అని అంటున్నారు న్యాయవాది యుగంధర్.దమ్ము ధైర్యం ఉంటే వ్యక్తి గత విమర్శలు పక్కకు పెట్టి,రాజకీయ విమర్శ చేయాలని హితవు పలికారు.సీఎం రేవంత్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలి.అడ్వకేట్ యుగంధర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రెండు నెలల పాలనను చూసి టిఆర్ఎస్ నేతలు ఓర్వలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్ యుగంధర్ స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి పై టిఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. బాల్క సుమన్ కేసిఆర్ కు బానిసగా బతకడమే తెలుసు తప్ప స్వేచ్ఛగా జీవించే తత్వం ఆయనకు లేదని ఎద్దేవా చేశారు. కేసిఆర్ పెంపుడు కుక్కగా ఆయన మాట్లాడుతున్న విధానము ప్రజలు చూసి ఊరుకోబోరని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కనబడిన తనను బట్టలు ఊడదీసేలా తరిమి కొడతారని హెచ్చరించాడు. బాల్క సుమన్ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు, ఎంపీగా పార్లమెంటులో ఎలా మాట్లాడాలోతెలుసు,ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ఎలా వ్యవహరించాలో తెలుసు,ఎమ్మెల్యేలు మంత్రుల పట్ల ఎలా వ్యవహరించాలో తెలిసిన బాల్క సుమన్ సీఎం రేవంత్ రెడ్డికి కనీస మర్యాద ఇవ్వకుండా మాట్లాడడం రాజ్యాంగ వ్యతిరేకమని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దున్నపోతు లాగా శరీరం పెంచాడే కానీ జ్ఞానం లేదని జ్ఞానం లేని వ్యక్తిగా అభివర్ణించారు. రాబోయే కాలంలో బాల్క సుమన్ ప్రజల మధ్య ఎక్కడ తిరిగినా కాంగ్రెస్ కార్యకర్తలు నేతలు దేహ శుద్ధి చేస్తారని యుగంధర్ హెచ్చరించాడు.

# టీఎస్ పేరు టీజీగా మార్పు.?

## – అధికారులు ఏం చెబుతున్నారంటే?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం %టీఎస్% పేరును టీజీగా మార్చాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆదివారం జరిగిన కేబినెట్ భేటీలో తెలంగాణ స్టేట్ (టీఎస్) బదులుగా తెలంగాణ గవర్నమెంట్ (టీజీ) అని మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీంతో టీఎస్ అని ఉన్న వాహనాలు, ఇతర సంస్థల పేర్లు టీజీ అని మారుస్తారా.? అనే సందేహం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో వాహనాల నెంబర్ ప్లేట్లు మార్చాలా.? అనే అనుమానాలు అందరిలోనూ వ్యక్తం అవుతున్నాయి. అయితే, ప్రస్తుతం ఉన్న టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదని కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలకే నెంబర్ ప్లేట్లను ఇలా రిజిస్టర్ చేస్తారని తెలుస్తోంది. ప్రభుత్వం 'టీజీ' మార్పుపై అధికారిక జీవో విడుదల చేసిన తర్వాత కొత్త వాహనాలకు టీజీ నెంబరుతో రిజిస్ట్రేషన్ చేస్తారని సమాచారం. ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ ఏర్పడినప్పుడు సైతం ఇదే తరహాలో మార్పులు జరగ్గా అప్పటివరకూ ఉన్న ఏపీ రిజిస్ట్రేషన్లను యథావిధిగా కొనసాగిస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. విభజన అనంతరం ఏపీ నెంబర్ ప్లేట్స్ తోనే 30 లక్షల వాహనాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో వాహనదారులపై భారం పడకుండా రాష్ట్ర రవాణా శాఖ చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.




### - గైడ్ లైన్స్ సిద్ధం?

రాష్ట్రంలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 10 వేల నూతన వాహనాలు రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయి. అయితే, కొత్తగా రిజిస్ట్రేషన్ అయిన వాహనాల నెంబర్ ప్లేట్స్ మాత్రమే 'టీజీ'గా మార్చేలా రవాణా శాఖ గైడ్ లైన్స్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. దీంతో ప్రస్తుతం 'టీఎస్'గా ఉన్న నెంబర్ ప్లేట్లు అలాగే కొనసాగనున్నాయి. దీనికి సంబంధించి మరో 2, 3 రోజుల్లో మార్గదర్శకాలు విడుదల కానున్నట్లు తెలుస్తోంది.



### - అందుకే మార్చాం

మరోవైపు, తెలంగాణ తల్లి విగ్రహం రూపం, రాష్ట్ర చిహ్నంలో మార్పులు, వాహనాల రిజిస్ట్రేషన్ కోడ్ టీఎస్ నుంచి టీజీగా మార్చడంపై సీఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. ఈ నిర్ణయాల వెనుక 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఉందని అన్నారు. 'ఒక జాతి అస్థిత్వానికి చిరునామా ఆ జాతి భాష, సాంస్కృతిక వారసత్వమే. ఆ వారసత్వాన్ని సమున్నతంగా నిలబెట్టాలన్న సదుద్దేశంతోనే 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా సగటు తెలంగాణ ఆడబిడ్డ రూపురేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపంగా రాచరిక పోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారిక చిహ్నంగా వాహన రిజిస్ట్రేషన్లలో టీఎస్ బదులు ఉద్యమ నినాదం టీజీ అక్షరాలు ఉండాలన్నది 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష. ఆ ఆకాంక్షలను నెరవేరుస్తూ రాష్ట్ర కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం.' అని రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

# ముగిసిన శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు

**తిరుమల :** తిరుమల ఆస్థానమండపంలో మూడు రోజుల పాటు జరిగిన శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు సోమవారం ముగిసింది. ఈ సదస్సులో పీఠాధిపతులు, మఠాధిపతుల సూచనలతో చేసిన తీర్మానాలను చివరి రోజు టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ 1933వ సంవత్సరంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి దివ్య వైభవాన్ని, సనాతనధర్మాన్ని ప్రపంచమంతటా ప్రచారం చేయటానికి తిరుమల తిరుపతి దేవస్థానముల ఆవిర్భావం జరిగిందన్నారు. దాససాహిత్య ప్రాజెక్టు, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వాఙ్మయ ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టు, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, నాలాయిర దివ్యప్రబంధ పారాయణ ప్రాజెక్టు, శ్రీనివాస కల్యాణోత్సవ మరియు శ్రీ వేంకటేశ్వర వైభవోత్సవ ప్రాజెక్టు తదితర ప్రాజెక్టుల ద్వారా ధార్మిక కార్యక్రమాలను దేశవ్యాప్తంగా తీసుకెళుతున్నామని చెప్పారు. దశాబ్దాల క్రితమే శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాల ద్వారా గోసంరక్షణకు టీటీడీ శ్రీకారం చుట్టిందన్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాపింపచేయడానికి శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్‌ను తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఏర్పాటుచేసి ప్రపంచవ్యాప్తంగా శ్రీవారి వైభవాన్ని చాటుతున్నట్టు వివరించారు. పురాణేతిహాస ప్రాజెక్టు ద్వారా అనేక పురాణాలు, ఆధ్యాత్మిక గ్రంథాల ముద్రణ, శ్రీ వేంకటేశ్వర రికార్డింగ్ ప్రాజెక్టు భక్తి సంకీర్తనలకు ప్రాచుర్యం కల్పిస్తున్నట్టు ఛైర్మన్ తెలిపారు. గతంలో తాను ఛైర్మన్‌గా ఉన్నపుడు 2007, 2008లో రెండు సార్లు ధార్మిక సదస్సులు నిర్వహించామన్నారు. ఆ సదస్సుల్లో స్వామిజీలు చేసిన సూచనల ఆధారంగానే దళితగోవిందం, మత్స్య గోవిందం, అర్చకులకు శిక్షణ, కల్యాణమస్తు వంటి అనేకానేక ధార్మిక కార్యకలాపాలకు శ్రీకారం చుట్టామని తెలియజేశారు. శ్రీవారి అనుగ్రహంతో దాదాపు 17 ఏళ్ల తరువాత మళ్లీ ధర్మప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లే అవకాశం తనకు దక్కిందన్నారు. హిందూ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు మూడు రోజులుగా జరుగుతున్న ధార్మిక సదస్సులో ఎందరో మహానుభావులైన పీఠాధిపతులు, మఠాధిపతులు తమ అమూల్యమైన సూచనలను అందించారని చెప్పారు.

**శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు తీర్మానాలు** 1. హిందూమతంలో చేరాలనుకునేవారికి పవిత్రజల సంప్రోక్షణ ప్రక్రియఈ సదస్సుకు వచ్చిన పలువురు స్వామిజీల ఏకకంఠ అభిప్రాయాన్ని అనుసరించి ఇతర మతస్తులు ఎవరైనా స్వచ్ఛందంగా హిందూ మతంలోకి మారడానికి శ్రద్ధతో ఇష్టపడి వచ్చేవారి కోసం తిరుమలలో ఒక ప్రాంగణం ఏర్పాటుచేసి పవిత్రజల ప్రోక్షణంతో విధిపూర్వకంగా ప్రక్రియను నిర్వహించి స్వాగతించాలని, ఒకసారి శ్రీవారి దర్శనం కల్పించాలని సదస్సు తీర్మానించింది. 2. పురాణ ప్రచారంసమాజంలో పిల్లల నుంచి పెద్దల వరకు హైందవధర్మాన్ని సరళంగా అందరికీ అర్థమయ్యే విధంగా చెప్పేవి పురాణాలు. కనుక పురాణముల విస్తృత ప్రచారం చేయుటకు అదేవిధంగా సామర్థ్యం కలిగిన పురాణ ప్రవచనకర్తలకు శిక్షణనిచ్చుట అవసరం అని సదస్సు తీర్మానించింది. 3. తిరుపతిలో పవిత్ర వాతావరణంతిరుమల చేరుకోవాలంటే యాత్రికులందరూ తప్పనిసరిగా తిరుపతికి రావలసిందే. కనుక యాత్రికులకు తిరుమలలో లాగే తిరుపతిలో కూడా సంపూర్ణమైన ఆధ్యాత్మిక వాతావరణం, భక్తిభావన కలగాలి. అందుకు తగినట్లుగా తిరుపతిని మార్చాలని సదస్సు తీర్మానించింది. 4. సమైక్యతా భావం పెంపొందించడం, మతాంతీకరణ నివారణోపాయాలు నానాటికీ హిందూ సమాజం బలహీనం కావడానికి కారణం కొన్ని వర్ణ, వర్గాల పట్ల కొందరికి ఉన్న వివక్షతో కూడిన దృష్టి ప్రధానాంశం. అందువలన ఆయా జాతులవారు హిందూసమాజానికి దూరం అవుతున్నారు. వారినందరినీ కలుపుకుని సనాతన ధర్మం అందరిదీ అని చెప్పడానికి అన్ని విధాలుగానూ ప్రయత్నించాలి. వారి మతాంతీకరణను నివారించుటకు తగిన ఉపాయాలను సిద్ధపరచుకోవాలని సదస్సు తీర్మానించింది. 5. దేవాలయాల పరిరక్షణ, నిర్మాణం భారతీయ సమాజంలో అందరికీ చక్కని సంస్కారాలను నేర్పేవి దేవాలయాలు. అటువంటి దేవాలయాలు వేలాదిగా శిథిలమవుతున్నాయి,

## విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు మాస్కులు బ్యాండ్ డ్రెస్సులు, డిన్నర్ సెట్ పంపిణి



**రంగా రెడ్డి :** రంగా రెడ్డి పెంజర్ల జిల్లా పరిషత్ గ్రామం ఉన్నత పాఠశాలలో మాజీ ఉపసర్పంచ్ కీర్తిశేషులు మామిడి సత్యనారాయణ రెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు భీమిరెడ్డి రెడ్ క్రాస్ హైదరాబాద్ చైర్మన్ పెంజర్ల పాఠశాలలో విద్యార్థులకు గన్ని బ్యాగ్స్ ఎగ్జామ్స్ ప్యాడ్స్ పెన్నులు మాస్కులు బ్యాండ్ డ్రెస్సులు, డిన్నర్ సెట్ బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి జగదీశ్వర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం మరియు మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ మల్ రెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగిందని మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ తెలియజేశారు.

## గోస్తవి నదిలో మృతదేహం

**తణుకు** తణుకు షుగర్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న గోస్తవి నదిలో గుర్తుతెలియని మృతదేహం దొరికింది. మృతదేహాన్ని చూసిస్థానికులు పోలీసుల కు సమాచారం అందించారు. సుమారు రెండు గంటలగా నదిలోనే తెలియడుతుంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. హత్య, ఆత్మహత్య అనే వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్



**జగిత్యాల :** జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి సోమవారం జిల్లాలో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించారు.. శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సందర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను పర్యవేక్షించారు. ఈసంధర్భంగా ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఆనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ శిక్షణలో నేర్పించిన మెలకువలను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతి భద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు.



ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ శిక్షణలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకరరావు , భీమ్ రావు, డీఎస్పీలు వెంకట స్వామి, రవీంద్ర రెడ్డి, రవింద్ర కుమర్,రంగ రెడ్డి,ఎస్బీ, సీసీఎస్ ఇన్స్పెక్టర్ లు నాగేశ్వర్ రావు, వేంకటేశ్వర్లు,రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ లు జానిమియా,వేణు సి.ఐలు రిజర్వ్ ఎస్సైలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్‌లో స్నేహ శెట్టి సందడి

**నిర్మల్** నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్ డిపో పక్కన గల ఎల్వీఆర్ షాపింగ్ మాల్ ను నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణలు కలిసి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీతార, డీజే టిల్లు ఫేమ్ స్నేహ శెట్టి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా షాపింగ్మాల్లో ఆమె కలియ తిరిగారు. స్టేజీపై? కాసేపు డ్యాన్స్ చేసి సందడి చేశారు. డీజే టిల్లు పాటకు డ్యాన్స్ చేసి అలరించారు.. నేహా శెట్టి ని చూసేందుకు, ఆమెతో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు పోటీపడ్డారు.

## ఇల్లందు మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం

### – బీఆర్ఎస్ కౌన్సిలర్ భార్య నిరసన

**ఇల్లందు** అవిశ్వాస తీర్మానం సందర్భంగా బిఆర్ఎస్ కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావును కాంగ్రెస్ నాయకులు బంధించడం నిరసిస్తూ నాగేశ్వరరావు భార్య కూతురు మున్సిపల్ ఆఫీసు ముందు ఆందోళన కు దిగారు. నా భర్త నాగేశ్వరరావు అన్యాయంగా కాంగ్రెస్ నాయకులు బంధించారని ఆరోపిస్తున్నారు.

## జిల్లా అధికారులు ప్రజావాణికి తప్పని సరిగా హాజరు కావాలి

### – జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జగిత్యాల** జిల్లా అధికారులు ప్రజావాణి కి తప్పని సరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం రోజున ఐడీవోసీ సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించి పలు సమస్యలపై దరఖాస్తదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ద్వితీయ శ్రేణి అధికారులు, సిబ్బందిని హాజరవుతున్నట్లు గమనించడం జరిగిందని, ఇకముందు జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు,గృహలక్ష్మి, రెండు పడక గదుల ఇండ్లు కేటాయింపు, పింఛన్లు మంజూరు, తదితర అంశాలపై (46) దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. రాష్ట్రస్థాయి లో జరిగే ప్రజావాణిలో జిల్లా కు సంబంధించి ఇప్పటివరకు ఐదు విడతల్లో 90 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఇందులో 58 అర్జీలకు సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి జవాబు సమర్పించడం జరిగిందని, మిగతావి పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఆయా అర్జీలకు సంబంధించిన క్లుప్తంగా వివరణలు దరఖాస్తు దారునికి పంపుతూ కలెక్టరేట్ కార్యాలయానికి ప్రతిని పంపించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి అర్జీలకు సంబంధించిన వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని, అర్జీల పై తీసుకున్న చర్యలు ఆ రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు.ప్రజావాణి అనంతరం సమన్వయ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మామిడి, పసుపు, నువ్వుల పంటల సాగు ఎక్కువగా ఉన్నందున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల స్థాపనకు ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని వ్యవసాయం, ఉద్యానవనం, పరిశ్రమల శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పండిస్తున్న మామిడి రైతులకు అవగాహన కల్పించి బ్రాండెడ్ మామిడి ఇతర ప్రాంతాలకు ఎక్స్పోర్ట్ చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని రైతులకు అదనపు ఆదాయ మార్గాల క్రింద కూరగాయల సాగుకు ప్రోత్సహించాలని ఉద్యానవన అధికారులకు సూచించారు. రానున్న సమ్మక్క సారలమ్మ జాతరకు జిల్లా నుండి వెళ్ళే భక్తులకు ఆర్టీసి బస్సులను నడిపించాలని ఆర్టీసి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ రాజేశ్వర్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతు రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం

### - ఆర్పీ, గ్రామ వివోఏ లకు రూ.10 వేల వేతనానికి కృషి

### - పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

**జగిత్యాల** మహిళా సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత అని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో మెప్మా పరిధిలో పని చేస్తున్న రిసోర్స్ పర్సన్ ల సమస్యల పరిష్కారంపై ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిహాజరయ్యారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ ల సంఘం పక్షాన తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ఆర్పీలు వినతి పత్రం సమర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ మహిళ సాధికారత, బలోపేతం తోనే కుటుంబం, సమాజం బాగుపడుతుందన్నారు. 2004 లో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళా సంఘాల సభ్యులకు అండగా నిలిచేందుకు పావలా వడ్డీ పథకాన్ని ప్రారంభించి అమలు చేశారన్నారు. 2009-14 మధ్య కాలంలో పావలా వడ్డీ స్థానంలో ఉచిత వడ్డీ కార్యక్రమం అమలు అయ్యిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వడ్డీ రాయితీ అమలు చేయకపోగా, అమలు ప్రయత్నం సైతం పెండింగ్ లో ఉండడం దురదృష్టకరం అన్నారు. గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే మరిన్ని పథకాలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆర్. పీ లకు గత ఏడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను విడుదలయ్యేలా చూడడం తో పాటు, ఏప్రిల్ తర్వాత రిసోర్స్ పర్సన్ లకు రూ.10 వేల గౌరవ వేతనం అందేలా చూస్తమని, ఇదే తరహాలో గ్రామ స్థాయిలో పనిచేసే వివోఏ లకు సైతం పదివేల వేతనం అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. 2014 కు పూర్వం పీఎఫ్ కలిగిన వారికే బీడీ పెన్షన్ వచ్చిందని, తర్వాత క్రమంలో ప్రకటనలు తప్ప 2018తరవాత కొత్తగా ఒక్క బీడీ పెన్షన్ మంజూరు కాలేదన్నారు. కానీ మన ప్రభుత్వం లో వచ్చే బడ్జెట్ నుండి బీడీ పీఎఫ్ కలిగిన బీడీ కార్మికులు అందరికి పెన్షన్ అందేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అలాగే లబ్ది అందని గృహిణి కి సైతం లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో రు.2,500 అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. యూపీఏ ప్రభుత్వం హయాంలో సిలిండర్ ధర రూ.4,00 లకు ఇస్తే, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అదే సిలిండర్ ధరను రూ.1,200 లకు పెంచిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీ ల్లో భాగంగా మార్చి నుండి రూ.5,00 లకే సిలిండర్ అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అట్లాగే 2,00 యూనిట్ల లోబడి విద్యుత్ రాయితీ కింద ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం ఆలోచన విధానమే మహిళా సంక్షేమమని, అందుకే మహిళా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం, మహిళా సంఘాలా ద్వారా మహిళలోకానికి వారధిగా ఉన్న రిసోర్స్ పర్సన్ లు, గ్రామ స్థాయిలో వివోఏ ల పాత్ర కీలకం అని, వారి సేవలకు అండగా నిలిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పెండింగ్ వేతనాలు విడుదల చేయించడం తో పాటు ఏప్రిల్ తర్వాత జీవో ప్రకారం వచ్చే రూ. 6,000 సంఘాల ద్వారా వచ్చే రూ. 2,000లను కలుపుకొని ప్రభుత్వం మరో రెండు వేలు కలిపి మొత్తంగా రూ.10 వేల గౌరవ వేతనంఆర్పీ ,వివోఏ లకు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వీటితో పాటు సమస్యల పరిష్కారం, అవసరమైన సహకారం అందిస్తామన్నారు. జగిత్యాల పట్టణంలో ఉన్న మెప్మా బిల్డింగ్ ను తిరిగి మెప్మా కే అప్పగించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశం లో ఆర్పీల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి- దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత తో పాటు జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# సీఎం జగన్ పాలనపై ప్రజల అభిప్రాయం ?

## - సర్వేలో సంచలన విషయాలు..



**అమరావతి :** ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం.. ఈ ఏడాది జరగనున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తమవుతోంది. నవరత్నాలు పేరుతో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే మరోసారి అధికారంలోకి కూర్చోబెడతాయని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. మరోవైపు.. సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని, మూడు రాజధానుల ప్రకటనతో మూడుముక్కలాట ఆడుతున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కాదుకదా అభివృద్ధిలో వెనక్కు పరుగులు పెడుతోందని ఆరోపిస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడి రావడం లేదని, నేరాలు, దాడులు, హత్యలు నిత్యకృత్యంగా మారాయని, రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని, మద్యం ఏరులై పారుతోందని.. ఇలా ఒకటి కాదు రెండు కాదు ప్రభుత్వం తీసుకువచ్చిన అన్ని అంశాల్లోనూ లోపాలు ఉన్నాయని తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ ఐదేళ్లు వైసీపీకి అధికారం ఇచ్చి తప్పుచేశామని, మరోసారి ఆ తప్పు చేయకూడదని ప్రజలకు సూచిస్తున్నారు ప్రతిపక్ష నేతలు. అయితే.. రాష్ట్రంలోని అనేక అంశాలపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించేందుకు రేషనల్ సాంప్లింగ్ టెక్నిక్ పద్ధతి ద్వారా సర్వే నిర్వహించగా.. అనేక ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. 1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం ధరలు, మద్యం లభ్యత, నాణ్యత, సరఫరా తదితర అంశాలపై **మీ అభిప్రాయం ఏంటి ?** ఈ అంశంపై 2024 జనవరి 1 నుంచి జనవరి 20 మధ్య 15 మంది సర్వే సిబ్బంది 3000 శాంపిల్స్ (ప్రజలు) సర్వే నిర్వహించారు. 8 పార్లమెంట్ నియోజకవర్గాలు, 24 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సర్వే జరగగా.. ం) చాలాబాగుంది: 5%, ః) బాగుంది : 5%, అ) పర్వాలేదు : 10%, ఆ) బాగోలేదు : 30%, ఇ) అస్సలు బాగోలేదు : 50% అభిప్రాయం వ్యక్తం చేశారు. 2) రోడ్లు, వంతెనలు, కాలువలు తదితర మౌలిక సదుపాయాల నిర్మాణం, విస్తరణ, అభివృద్ధి నిర్వహణ, మరమ్మతులు తదితర అంశాలపై మీ అభిప్రాయం ఏంటి ? ఈ అంశంపై జనవరి 5 నుంచి జనవరి 20 మధ్య 25 మంది సర్వే సిబ్బంది 9000 శాంపిల్స్ (ప్రజలు) పై సర్వే నిర్వహించారు. 8 పార్లమెంట్ నియోజకవర్గాలు, 30 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సర్వే జరగగా.. ం) చాలాబాగుంది: 5%, ః) బాగుంది : 10%, అ) పర్వాలేదు : 10%, ఆ) బాగాలేదు : 25%, ఇ) అస్సలు బాగోలేదు : 50% అభిప్రాయం వ్యక్తం చేశారు. 3) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో లబ్ధిదారుల ఎంపిక, పంపిణీ విధానం తదితర అంశాలపై మీ అభిప్రాయం ఏంటి ? ఈ అంశంపై జనవరి 5 నుంచి జనవరి 20 మధ్య 10 మంది సర్వే సిబ్బంది 6000 శాంపిల్స్ (ప్రజలు) పై సర్వే నిర్వహించారు. 18 పార్లమెంట్ నియోజకవర్గాలు, 40 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సర్వే జరగగా.. ం) చాలా బాగుంది : 25%, ః) బాగుంది : 40%, అ) పర్వాలేదు : 15%, ఆ) బాగోలేదు : 10%, ఇ) అస్సలు బాగాలేదు : 10% అభిప్రాయం వ్యక్తం చేశారు. 4) యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ కల్పన, పారిశ్రామికాభివృద్ధి తదితర అంశాల పై మీ అభిప్రాయం ఏంటి ? ఈ అంశంపై జనవరి 5 నుంచి జనవరి 20 మధ్య 25 మంది సర్వే సిబ్బంది 9000 శాంపిల్స్ (ప్రజలు) పై సర్వే నిర్వహించారు. 21 పార్లమెంట్ నియోజకవర్గాలు, 50 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సర్వే జరగగా.. ం) చాలాబాగుంది : 5%, ః) బాగుంది : 15%, అ) పర్వాలేదు : 10%, ఆ) బాగాలేదు : 30%, ఇ) అస్సలు బాగాలేదు : 40% అభిప్రాయం వ్యక్తం చేశారు. 5) విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యవస్థ నిర్వహణ, విద్యుత్ కోతలు నివారణ, విద్యుత్ ధరలు తదితర అంశాలపై మీ అభిప్రాయం ఏంటి ? ఈ అంశంపై జనవరి 5 నుంచి జనవరి 20 మధ్య 25 మంది సర్వే సిబ్బంది 6000 శాంపిల్స్ (ప్రజలు) పై సర్వే నిర్వహించారు. 8 పార్లమెంట్, 20 నియోజకవర్గాలు, 160 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సర్వే జరగగా.. ం) చాలాబాగుంది: 10%, ః) బాగుంది : 10%, అ) పర్వాలేదు : 10%, ఆ) బాగాలేదు : 25%, ఇ) అస్సలు బాగాలేదు : 55% అభిప్రాయం వ్యక్తం చేశారు. 6) ప్రజారవాణా, ఆర్టీసీ బస్సులు, బస్‌స్టేషన్ల నిర్వహణ, ప్రయాణీకుల సౌకర్యాలు, భద్రతాప్రమాణాలు, టికెట్ ధరలు నియంత్రణ అంశాలపై మీ అభిప్రాయం ఏంటి ? ఈ అంశంపై జనవరి 5 నుంచి జనవరి 20 మధ్య 10 మంది సర్వే సిబ్బంది 3000 శాంపిల్స్ (ప్రజలు) పై సర్వే నిర్వహించారు. 8 పార్లమెంట్ నియోజకవర్గాలు, 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సర్వే జరగగా.. ం) చాలా బాగుంది: 25%, ః) బాగుంది : 15%, అ) పర్వాలేదు : 10%, ఆ) బాగాలేదు : 20%, ఇ) అస్సలు బాగాలేదు : 30% అభిప్రాయం వ్యక్తం చేశారు..7) ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతుల కల్పన, నిర్వహణ, పిల్లలకు కల్పించే సదుపాయాలు మధ్యాహ్నభోజనం తదితర అంశాలపై మీ అభిప్రాయం ఏంటి ? ఈ అంశంపై జనవరి 5 నుంచి జనవరి 20 మధ్య 25 మంది సర్వే సిబ్బంది 6000 శాంపిల్స్ (ప్రజలు) పై సర్వే నిర్వహించారు. 20 పార్లమెంట్ నియోజకవర్గాలు, 60 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సర్వే జరగగా.. ం) చాలాబాగుంది: 35%, ః) బాగుంది : 25%, అ) పర్వాలేదు : 20%, ఆ) బాగాలేదు : 15%, ఇ) అస్సలు బాగాలేదు : 5% అభిప్రాయం వ్యక్తం చేశారు. 8) ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఔషదాలు, ఆరోగ్య పరీక్ష కేంద్రాలు, అంబులెన్స్ నిర్వహణ, ఆరోగ్య శ్రీ సేవలు తదితర అంశాల పై మీ అభిప్రాయం ఏంటి ? ఈ అంశంపై జనవరి 5 నుంచి జనవరి 20 మధ్య 15 మంది సర్వే సిబ్బంది 3000 శాంపిల్స్ (ప్రజలు) పై సర్వే నిర్వహించారు. 8 పార్లమెంట్ నియోజకవర్గాలు, 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సర్వే జరగగా.. ం) చాలాబాగుంది : 20%, ః) బాగుంది : 20%, అ) పర్వాలేదు : 15%, ఆ) బాగాలేదు : 20% ఇ) అస్సలు బాగోలేదు : 25% అభిప్రాయం వ్యక్తం చేశారు.

9) నగరాలు, పట్టణాలు, గ్రామాలు, పంచాయతీలు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాలు, మురికి కాలువలు, పార్కులు, రోడ్ల నిర్వహణ, పన్నులు తదితర అంశాల్లో మీ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ పనితీరుపై మీ అభిప్రాయం ఏంటి ? ఈ అంశంపై జనవరి 5 నుంచి జనవరి 20 మధ్య 15 మంది సర్వే సిబ్బంది 6000 శాంపిల్స్ (ప్రజలు) పై సర్వే నిర్వహించారు. 12 పార్లమెంట్ నియోజకవర్గాలు, 30 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సర్వే జరగగా.. ం) చాలా బాగుంది : 10%, ః) బాగుంది : 10 %, అ) పర్వాలేదు : 20%, ఆ) బాగాలేదు : 20%, ఇ) అస్సలు బాగాలేదు : 40% అభిప్రాయం వ్యక్తం చేశారు. 10) రాష్ట్రంలో రైతులకు ఎరువుల సరఫరా, సాగునీరు, విద్యు?త్, ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధర చెల్లింపులు తదితర అంశాలపై మీ అభిప్రాయం ఏంటి ? ఈ అంశంపై జనవరి 5 నుంచి జనవరి 20 మధ్య 15 మంది సర్వే సిబ్బంది 12,000 శాంపిల్స్ (ప్రజలు) పై సర్వే నిర్వహించారు. 22 పార్లమెంట్ నియోజకవర్గాలు, 55 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సర్వే జరగగా.. ం) చాలాబాగుంది: 15%, ః) బాగుంది : 20 %, అ) పర్వాలేదు: 10%, ఆ) బాగాలేదు : 25%, ఇ) అస్సలు బాగాలేదు: 30% అభిప్రాయం వ్యక్తం చేశారు.

# వాట్సాప్ ఖాతాదారులకు షాక్..

## 69 లక్షల ఖాతాలను నిషేధించిన వాట్సాప్..

**న్యూ ఢిల్లీ :** మెటా యాజమాన్యంలోని వాట్సాప్ ఖాతాదారులకు షాక్ ఇచ్చింది. భారత్లో భారీ స్థాయిలో ఖాతాలను నిషేధించింది. ఐటి రూల్స్ 2021కి విరుద్ధంగా ఉ న్నట్లుగా పేర్కొంది. 2023 డిసెంబర్ లో భారతదేశంలో రికార్డు స్థాయిలో 69 లక్షల ఖాతాలను నిషేధించిందినట్లు తాజాగా ప్రకటించింది. డిసెంబర్ 1 నుంచి 31 మధ్య వాట్సాప్ 6,934,000 ఖాతాలపై నిషేధం 2????. 2 1,658,000 ఎటువంటి వినియోగదారు నివేదికలు లేకుండా ముందస్తుగా నిషేధించింది. డిసెంబర్ లో భారతదేశంలో 500 మిలియన్లకు పైగా వినియోగదారులు ఉన్నారు. ఈమ మెసేజింగ్ దిగ్గజంకు రికార్డు స్థాయిలో 16,366 ఫిర్యాదుల వచ్చినట్లు నివేదిక పేర్కొంది. వీటిలో 13 నివేదికలపై వాట్సాప్ చర్యలు తీసుకుంది. “అకౌంట్స్ యాక్షన్డ్” అనేది వినియోగదారు నివేదికల ఆధారంగా పరిష్కార చర్యలు తీసుకుంటారు. మోదీ మళ్లీ ప్రధాని అవుతారు, ఏఐసీసీ అధ్యక్షుడు ఖార్గే సంచలన వ్యాఖ్యలు, బైమిస్ అయ్యిందా ? ఇందులో ఖాతాని నిషేధించడం లేదా గతంలో నిషేధించిన దాన్ని చేసింది.పునరుద్ధరించడం వంటివి ఉంటాయి. డిసెంబర్ లో 16వేలకు పైగా కంప్లైంట్స్ వచ్చాయని పేర్కొంది. వాటిలో 13 రిపోర్ట్స్ ఆధారంగా అకౌంట్లను బ్యాన్ చేసినట్లు వాట్సప్ వివరించింది. వచ్చిన రిపోర్ట్స్ ఆధారంగా పలు అకౌంట్లను బ్యాన్ చేయగా, కొన్నిటిని రిస్టోర్ చేసినట్లు పేర్కొంది. . కంటెంట్-సంబంధిత సమస్యలపై దృష్టి సారించి సోషల్ మీడియా వినియోగదారులు లేవనెత్తిన ఆందోళనలను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం ఇటీవల గ్రీవెన్స్ అప్పీలేట్ కమిటీ (%+?జ%)ని ఏర్పాటు చేసింది. సోషల్ మీడియా ప్లాట్ఫారమ్ల ద్వారా తీసుకునే నిర్ణయాలను సవాలు చేసే వినియోగదారుల నుండి వచ్చిన అప్పీళ్లను %+?జ% నిర్వహిస్తోంది. నవంబర్లో వాట్సాప్ భారతదేశంలో 71 లక్షలకు పైగా సమస్యాత్మక ఖాతాలపై చర్య తీసుకుంది. యూజర్ సేఫ్టీ రిపోర్ట్ ని బేస్ చేసుకొని వచ్చిన కంప్లైంట్స్ ఆధారంగా అకౌంట్లను బ్యాన్ చేశామని వాట్సాప్ పేర్కొంది. వాటిలో కొన్ని వినియోగదారుల నుంచి వచ్చిన కంప్లైంట్స్ ఆధారంగా చేయగా, కొన్నిటిని సంస్థ నిబంధనల ప్రకారం బ్యాన్ చేసినట్లు స్పష్టం

# ఖానాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ వశం

## - బీఆర్ఎస్ చైర్మన్ రాజేందర్‌పై నెగ్గిన కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం


**నిర్మల్ :** జిల్లాలోని ఖానాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఖాతాలో చేరింది. బీఆర్ఎస్ చైర్మన్ రాజేందర్‌పై కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో ఖానాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ వశం అయింది. ఖానాపూర్ మున్సిపాలిటీలో నేడు ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి చైర్మన్, వైస్ చైర్మన్లపై బల నిరూపణ పరీక్ష నిర్వహించారు. ఆర్డీవో రత్నకుమారి ఆధ్వర్యంలో ఈ బలనిరూపణ పరీక్ష జరిగింది. ఈ బలనిరూపణ పరీక్షలో మొత్తం 12 మంది కౌన్సిలర్లలో బీఆర్ఎస్ చైర్మన్‌కు వ్యతిరేకంగా 9 మంది కౌన్సిలర్లు ఓటేశారు. బీఆర్ఎస్‌కు చెందిన చైర్మన్ రాజేందర్, వైస్ చైర్మన్ ఖలీల్‌కు వ్యతిరేకంగా 9 మంది బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు ఒకటయ్యారు. దీంతో ఖానాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ వశమైంది.

# వాహనాల నంబర్ ప్లేట్ల మార్పు పై రవాణా శాఖ గైడ్‌లైన్స్

## - మరో రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు

**హైదరాబాద్ ఫిబ్రవరి 5** వాహనాల కూడా సిద్ధం చేస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల కానున్నాయి. వానదారులపై భారం పడకుండా రవాణా శాఖ చర్యలు తీసుకుంటోంది. ఆదివారం జరిగిన తెలంగాణ మంత్రిమండలి సమావేశంలో తెలంగాణ రాష్ట్రం పేరును టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో నంబర్ ప్లేట్లపై ఇక నుంచి టీఎస్‌కు బదులుగా టీజీ ఉండనుంది. కాగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు కొత్తగా 10 వేల నూతన వాహనాల రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయి. అయితే ఇకపై కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాల నంబర్ ప్లేట్లపై మాత్రమే టీజీగా మార్చే యోచనలో అధికారులు ఉన్నారు. దీంతో ప్రస్తుతం టీఎస్‌గా ఉన్న నెంబర్ ప్లేట్లు కొనసాగనున్నాయి. అలాగే విభజన అనంతరం ఇంకా ఏపీ నెంబర్ ప్లేట్లతోనే 30 లక్షల వాహనాలు కొనసాగుతున్నాయి.

# రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏవో



**సి.బెళగల్** బురాన్ దొడ్డి గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్ నందు సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేసుకున్న వారు తమ గ్రామ రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ అధికారి వద్ద ఈ కేవైసీ, వేలిముద్రలు 10వ తేదీ లోపల చేయించుకోవాలని తెలియజేశారు. కావున రైతు సోదరులు గడువు లోపల ఈ కేవైసీను పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మారెప్ప , ఎంపీఇ.ఓ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

# కాళహస్తిలో మృత్యుంజయుడికి విశేష అభిషేకం

**చిత్తూరు** దక్షిణ కైలాసంగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మృత్యుంజయ స్వామికి అభిషేకం నిర్వహించారు ముందుగా గణనాథుడికి పాలతో అభిషేకం చేసి మృత్యుంజయ స్వామికి పాలు, పెరుగు, చందనముతో అభిషేకం చేసి. అనంతరం స్వామి వారిని చక్కగా గజమాలతో సుందరంగా అలంకరించి ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి కర్పూర హారతి సమర్పించారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు ఇండోర్ నేపాల్ కరాటే చాంపియన్షిప్‌లో బంగారు పతకాలు



**కరీంనగర్** క్రీడలలో కరాటేకు ప్రత్యేకత ఉన్నదని, అంతర్జాతీయ ఖ్యాతి పొందిన క్రీడగా పిలువబడినదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఇండో నేపాల్ కరాటే చాంపియన్షిప్లో కరాటేలో బంగారు పతకాలు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సభకు ఆయన బ్మ్ఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వ క్రీడ అయిన కరాటేలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా ఆత్మవిశ్వాసం, పోరాట పటిమను పెంపొందించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. కరాటేలో చాలా రకాల విభాగాలు ఉంటాయని ప్రతి ఒక్కదానికి ప్రత్యేకత ఉన్నదని గుర్తు చేశారు. నేటి కాలంలో మహిళలు కూడా వారి ఆత్మరక్షణకై కరాటే నేర్చుకోవడమే కాకుండా వాటిలోని విభాగాలను తెలుసుకొని పట్టు సాధించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రపంచంలో చాలా మంది కరాటేను ఇష్టపడతారని ఆ రంగంలో రాణించడానికై ప్రత్యేక శిక్షణ తీసుకుంటారని అభివర్ణించారు.ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభ కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డా?బి. ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఫిట్ ఇండియా లక్ష్యసాధనలో భాగంగా గోజు రోజు కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడినటువంటి ఇండో నేపాల్ కరాటే చాంపియన్షిప్లో పాఠశాలకు చెందినటువంటి ఓ. వంశవర్ధన్, 8వ తరగతి అండర్ 12 బాలుర విభాగంలో వెపన్లో బంగారు పతకం, కటాలో కాంస పతకం, ప్రణవి గౌతమ్, 3వ తరగతి అండర్ 12 బాలికల విభాగంలో వెపన్లో రజతం కటాలో కాంస్యం , సుధీక్ష్య, 7వ తరగతి అండర్ 12 బాలికల విభాగంలో కటాలో రజతం, కుమిటేలో రజత పతకాలు సాధించడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. విజేతలకు పుష్ప గుచ్ఛాలతో పాటు ప్రశంస పత్రాలను అందజేసి రాబోయే రోజుల్లో మరిన్ని టోర్నమెంట్లలో పాల్గొని అంతర్జాతీయ ఖ్యాతిని కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి ముందస్తు బెయిల్ పిటిషన్

## - మంగళవారానికి వాయిదా వేసిన హైకోర్టు

**విజయవాడ** ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముందస్తు బెయిల్ పిటిషన్ పై హైకోర్టులో సోమవారం నాడు విచారణ జరిగింది. పిటిషన్ పై విచారణ సందర్భంగా హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ? పోలీసులు అరెస్టు చేస్తారని ఎంపీ, ఎమ్మెల్యేలే భయపడుతుంటే సామాన్యుల పరిస్థితేంటని ప్రశ్నించింది. ఏడేళ్ల లోపు జైలు శిక్షకు వీలున్న కేసుల్లో సెక్షన్ 41ఏ నోటీసు ఇవ్వాలి. నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాల్సి ఉంటే అరెస్టుకు ఎలా ప్రయత్నిస్తారు. అరెస్టు చేస్తే బాధ్యులు పరిణామాలు ఎదుర్కొంటారని హైకోర్టు హెచ్చరించిది. బాధ్యులైన అధికారి అరెస్టుకు ఆదేశాలిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. ఎవరో ఒక ఉన్నతాధికారిపై చర్యలకు ఆదేశిస్తే తప్ప పరిస్థితి చక్కబడేటట్లు లేదని వ్యాఖ్యానించింది. కేసుకు హాజరయిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివరాల సమర్పణకు సమయం కోరారు.దాంతో హైకోర్టు విచారణ మంగళవారానికి వాయిదా వేసింది.

# తాహశీల్దార్ హత్యకేసులో నిందితుడు అరెస్టు

**విశాఖపట్నం** విశాఖ తహసీల్దారు రమణయ్యల హత్య కేసు కొలిక్కవచ్చింది. చెన్నైలో నిందితుడు గంగాధర్ ను పోలయీసులు అరెస్ట్ చేసారు. మధురవాడలోని జెవెల్ పార్కు భూవివాదమే కారణంగా పోలీసులు భావిస్తున్ఆనరు. -రుషికొండ సమీపంలో ఓ అపార్ట్మెంట్ లో ఫ్లాట్స్ కు ఇవ్వాల్సిన -కన్వీనియన్స్ డీడ్ కోసం ఇద్దరి మధ్య ఒప్పందం కుదిరింది. 57 లక్షల వరకు లంచం ఇచ్చినట్లు సమాచారం. తహసీల్దారు రమణయ్య ఇటీవల విజయనగరం బదిలీ అయ్యారు. పాత తేదీలతో సంతకాలు పెట్టాలంటూ గంగాధర్ డిమాండ్ చేసాడు. అందుకు రమణయ్య నిరాకరించడంతో కక్షకట్టి హత్య మార్చినట్లు సమాచారం.

# పార్టీలో అవమానాలు ఎదురవుతున్నా సహించాను

**మైలవరం** మైలవరంలో అనుచరులతో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు జగన్ ను కలిసి రాజధానిపై స్పష్టత అడిగితే, నేను ఇల్లు కూడా కట్టుకున్నా కదా.. అమరావతిలోనే ఉంటుందని చెప్పారు. ఎన్నికల తర్వాత జగన్ మాట మార్చారు. పార్టీలో అవమానాలు ఎదురవుతున్నా ఏడాదిగా సహించాను. రాజధాని అమరావతి విషయంలో పార్టీకి తీవ్రంగా నష్టం జరుగుతుందని చెప్పా. తప్పనిసరైతే సెక్రటేరియట్ అయినా ఇక్కడే ఉంచాలని కోరా. నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యేగా సీఎం నుంచి ఒక్క రూపాయి సాధించలేకపోయా . పనులు చేసిన వైసీపీ కార్యకర్తలకు బిల్లులు రాలేదు. ప్రభుత్వానికి కార్యకర్తలు పెట్టుబడి పెట్టాలా? కక్ష సాధింపు చర్యలతో ఏమీ సాధించలేరని అన్నారు. అధికారం ఉందని అహంకారం ప్రదర్శించకూడదు. చంద్రబాబును తిడితే పదవులు ఇస్తామంటే ఎలా అని ప్రశ్నించా. మనసు గాయపడ్డాక నిలువెత్తు బంగారం ఇస్తానన్నా వెనక్కి వెళ్లను. అనుచరులతో మాట్లాడి త్వరలో నిర్ణయం తీసుకుంటానని అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంగా “జయ జయహే తెలంగాణ”

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంగా “జయ జయహే తెలంగాణ” పాటకు క్యాబినెట్ ఆమోదం పొందినందుకు తెలంగాణ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి క్యాబినెట్ కి తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ నగర శాఖ అధ్యక్షులు అర్. నవీన్ కుమార్ అభినందనలు తెలిపారు.జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం.. అన్న ఈ మన పాటకు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ఉద్యమకారుల ఆశాజ్యోతి గా నిలిచినదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిగా నిలిచిన ఈ పాట కనుమరుగై పోతుందో అన్న భయం అయింది తెలంగాణ రాక్షస పాలనలో తెలంగాణ ద్రోహుల పానాలలో పది సంవత్సరాలు దీనస్థితిలో ఉండిపోయిన ఈ పాట ఇప్పుడు తెలంగాణ ఇచ్చిన తెలంగాణ ఏర్పడిన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాములో రేవంత్ రెడ్డి అన్న పరిపాలనలు లో ఊపిరి పోసుకుందన్నారు. నా పాట జయ జయహే తెలంగాణ జననీ జయకేతయం.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నగారికి ఉద్యమ అభినందనలని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అధికార క్యాబినెట్ మీటింగ్లో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగస్తులకు డిఏ ప్రకటిస్తారని ఆశాభావం లో ఉద్యోగస్తులు ఉండే దయచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వారి క్యాబినెట్ తెలంగాణ ఉద్యోగుల పట్ల మూడు పెండింగ్లో వున్న డీ ఏ లను వెంటనే ప్రకటిస్తారని కోరుకుంటున్నామన్నారు.

# నూతన తహశీల్దార్‌గా డాక్టర్ పి.అనుపమ భాధ్యతలు స్వీకరణ



**సి. బెలగల్** మండల ఓ.ఖీ ా గా డాక్టర్ పి.అనుపమ భాధ్యతలు స్వీకరించారు. ఈమె సత్యసాయి జిల్లా కలెక్టరేట్ లో మెజిస్ట్రేట్ సెక్షన్ లో నుండి ఎన్నికల వీధులలో భాగంగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు రెవెన్యూ సిబ్బంది పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల సమస్య కొరకు మండల ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలనీ కోరారు

# రమణయ్య కేసులో భూవివాదమే కారణం

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం రేపిన విశాఖ తహసీల్దార్ రమణయ్య కేసులో బిగ్ బ్రేక్‌త్రూ సాధించారు పోలీసులు. రమణయ్యను హత్య చేసిన తర్వాత రాష్ట్రం విడిచిపెట్టి పారిపోయిన నిందితులను పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు గంగాధర్‌గా పోలీసులు అదే రోజు గుర్తించారు. తహసీల్దార్ హత్య తర్వాత రాష్ట్ర విడిచిపెట్టి వెళ్లిపోయినట్టు తేల్చారు. విశాక ఎయిర్‌పోర్టు మీదుగా పారిపోయినట్టు స్పష్టమైంది. అక్కడి నుంచి మొదలైన పోలీసుల విచారణ... తీసుకున్న టికెట్ వెళ్లిన ఫ్లైట్ వివరాలు తెలుసుకొని కేసు దర్యాప్తు చేశారు. చివరకు నిందితుడు గంగాధర్ చెన్నైలో ఉన్నట్టు గుర్తించారు. అతన్ని అరెస్టు చేశారు. ప్రాథమిక దర్యాప్తులో ఈ హత్యకు కారణాలను నిందితుడు గంగాధర్ వివరించినట్టు పోలీసులు తెలిపారు. మధురవాడలోని జెవెల్ పార్కు భూవివాదమే ఈ హత్యకు కారణంగా భావిస్తున్నారు. రుషికొండ సమీపంలో ఓ అపార్ట్మెంట్‌లో ఫ్లాట్స్‌కు ఇవ్వాల్సిన కన్వీనియన్స్ డీడ్ కోసం ఇద్దరి మధ్య ఒప్పందం జరిగింది. 57 లక్షల వరకు లంచం ఇచ్చినట్లు సమాచారం అందుతోంది. లంచం తీసుకున్న తర్వాత తహసీల్దార్ విజయనగరం బదిలీ అయ్యారు. ఇదే వివాదానికి అసలు కారణంగా తెలుస్తోంది. బదిలీపై వెళ్తున్నందున పాత తేదీలతో అనుమతులపై సంతకాలు చేయాలని గంగాధర్ ఒత్తిడి తెచ్చినట్టు తెలుస్తోంది. అలా చేసేందుకు రమణయ్య నిరాకరించారని సమాచారం. కొన్ని రోజులు ఈ విషయంలో ఇద్దరి మధ్య చర్చ నడుస్తోంది. ఈ కారణంగానే రమణయ్యను గంగాధర్ హత్య చేశారని పోలీసుల నుంచి అందుతున్న సమాచారం.

# ఏ నిర్ణయమయినా ఓకే

**విజయవాడ** అందరి తలరాత దేవుడు రాస్తే.. నా తలరాతను సీఎం జగన్ రాస్తారని మంత్రి గుడివాడ అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.జగన్కు తీసుకున్న ఏ నిర్ణయానికైనా నేను కట్టుబడి ఉంటానని, వైసీపీ మళ్లీ అధికారంలోకి రావాలి.. జగన్ సీఎం కావాలని, అవసరం అయితే ఎలాంటి త్యాగా నికైనా నేను సిద్ధం మని చెప్పారు. జగన్ను అధికారంలోకి తేవడం చారిత్రాత్మక అవసరమని అనకాపల్లి ఎంపీగా పోటీ చేసే అవకాశాన్ని జగన్ నాకు చిన్న వయస్సులో ఇచ్చారని మంత్రి అమర్నాథ్ తెలిపారు.

# మునిసిపల్ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

**– తోపులాట..ఉద్రిక్తత**



**ఇల్లందు** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ ధమ్మాలపాటి వెంకటేశ్వరరావు పై 19 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టాలని కలెక్టర్ను కోరారు. దాంతో సోమవారం జరుగుతున్న అవిశ్వాస తీర్మాన సమావేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాగైనా చైర్మన్ పీఠం దక్కించుకోవాలని కాంగ్రెస్, మరియు బిఆర్ఎస్ పార్టీలు యోచిస్తుండడంతో, కౌన్సిలర్లను కాపాడుకోవడం, అవిశ్వాస తీర్మానంలో గెలుపొందేందుకు రెండు పార్టీల నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేసారు. ఈ నేపథ్యంలో పోలీసులకు నాయకులకు మధ్య తోపులాట జరిగింది. మాజీ ఎమ్మెల్యే హరిప్రియ బలవంతంగా లోనికి చొచ్చుకొని పోయే ప్రయత్నం చేయడంతో కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ నాయకుల మధ్య వాగ్వివాదం జరిగింది.

# సభను బాయికాట్ చేసిన టీడీపీ సభ్యులు

**అమరావతి** టీడీపీ సభ్యులు మొదటిరోజు సోమవారం నాడు అసెంబ్లీని బాయికాట్ చేసి బయటికి వచ్చారు. అసెంబ్లీ గవర్నర్ ప్రసంగం కొనసాగుతున్న సమయంలో బాయ్ బాయ్ జగన్ అంటూ నినాదాలతో బయటికి వచ్చారు

# పోలీసుల అదుపులో సిఐ దుర్గారావు

**హైదరాబాద్** మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు యాక్సిడెంట్ కేసులో సస్పెండ్ అయిన పంజాగుట్ట మాజీ సీఐ దుర్గారావు ని హైదరాబాద్ పోలీసులు గుంతకల్లు రైల్వే స్టేషన్ లో అదుపులో కి తీసుకున్నారు. తరువాత హైదరాబాద్ కు తరలించారు. దుర్గారావుని హైదరాబాద్ వెస్ట్ జోన్ డీసీపీ ఆఫీస్ లో విచారిచారు. దాదాపు వారం రోజుల నుంచి సిఐ దుర్గారావు పరారీలో ఉన్న విషయం తెలిసిందే.

# ఏపీ అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తత

**విజయవాడ** సోమవారం నాడు అసెంబ్లీ దగ్గర ఉద్రికత్తత నెలకొంది. ట టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనకు దిగారు. జాబ్ క్యాలండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ప్లకార్డ్స్ పట్టుకుని నిరసన తెలిపారు

. పోలీసులు వారిని బారికేడ్స్ పెట్టి అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు, టీడీపీ ఎమ్మెల్యేలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసుల తీరుపై ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నందమూరి బాలకృష్ణ మండిపడ్డారు.

# లయన్స్ క్లబ్ అధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేత




**కమాన్ పూర్** రామగిరి మండలం కల్వచర్లకు చెందిన అసం శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఆరోజు దహన సంస్కరణ కార్యక్రమం కోసం తక్షణ సహాయం కింద 5000 రూపాయలను అందించడం జరిగింది.

తదనంతరం వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోల్మురి శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించారు. సింగరేణి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ లక్ష్మి నారాయణ,లైయజన్ ఆఫీసర్ గడ్డం శ్రావణ్ కుమార్ లను సంప్రదించి 3000 రూపాయల నిత్యవసర సరుకులను ఆ కుటుంబానికి ఇవ్వడం జరిగింది. లయన్స్ క్లబ్ పేదలకు సహాయం చేయడం లో ముందుంటుందని ,దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా ఎవరైనా సహాయం చేయలనుకొనేవరు లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని ప్రెసిడెంట్ మోల్మురి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్స్ దొడ్ల శ్రీనివాస్, సత్తిరెడ్డి, మేకల మారుతి,తీగల శ్రీధర్,ప్రతాప్ రెడ్డి, తిరుపతిరెడ్డి, భూపెందర్, అసం ప్రభాకర్ పాల్గొన్నారు

# ప్రధాని మోడీ విధానాలు మార్చుకోవాలి




**పెద్దపల్లి** ప్రధాని మోడీ తన పరిపాలనా విధానాలు మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని మార్చేదేనని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. కార్మిక, ఉద్యోగ సంఘాల జిల్లా సదస్సు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఎఐటియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్, ఐఎఫ్టియు, టిఎన్టియుసి, ఏఐఎఫ్టియు సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు కడారి సునీల్, ఎరవెల్లి ముత్యంరావు, రమేష్, కే.విశ్వనాథం, బి.అశోక్, తోకల రమేష్, కంది చంద్రయ్య, రాములు మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మార్చుకోకపోతే, నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దింపేందుకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేద, సామాన్య, ప్రజానీకం సిద్ధం కావాలని కోరారు. కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేయరాదని, వ్యవసాయ రంగాన్ని కార్పోరేటర్లకు అప్పజెప్పే విధానం మానుకోవాలని హితవు పలికారు. ఈ సదస్సులో వివిధ సంఘాల నాయకులు వేల్పుల కుమారస్వామి, జి. సత్యనారాయణ రెడ్డి, సతీష్, ఎస్. రవీందర్, భీమయ్య, ఎరవెల్లి ముత్యంరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తా

**– శాసన సభ్యులు చింతకుంట విజయరమణారావు**




**పెద్దపల్లి** జిల్లాలోని ఫోటో గ్రాఫర్ ల సంక్షేమానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. స్థానిక నందన గార్డెన్ లో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్ల మేళాకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఫోటోగ్రాఫర్ల సౌకర్యార్థం ఫోటో భవ నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. 15 రోజుల్లోనే 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్లకు కుటుంబ భరోసా పథకం ద్వారా అండగా ఉంటున్నామని అన్నారు. కుటుంబ భరోసా ద్వారా మరణించిన ఫోటో గ్రాఫర్ల కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనందిస్తున్నా మని అన్నారు. ఫోటో టెక్ చీఫ్ అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్లు వృత్తిలో ఖర్చు చేసే ప్రతి రూపాయి మీద డిస్కౌంట్ లభిస్తుందని, జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు కెనాన్ మెంటర్ భూపాల్ కెమెరాల పై,నూతన టెక్నాలజీ లో మెళుకువలు నేర్పించారు. అనంతరం మోడల్ షూట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయకుమార్, కోశాధికారి వనపర్తి శ్రీనివాస్, ఫోటోటెక్ టీం ఓం ప్రకాష్, జూలూరి మధు,జిలా కార్యవర్గ సభ్యులు, 14 మండలాల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి లతో అధిక సంఖ్యలో ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఖాతాలో ఖానాపూర్ మునిసిపాలిటీ

**నిర్మల్** తెలంగాణలో మరో మునిసిపల్ హస్తగతమయింది. తాజాగా ఖానాపూర్ మున్సిపల్ లో చెర్మెన్ ,వైస్ చెర్మెన్ పై అవిశ్వాస తీర్మానం నెగ్గింది.
దాంతో ఖానాపూర్ మున్సిపలిటిని కాంగ్రెస్ కైవసం చేసుకున్నట్లయింది. పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ అభ్యర్థికి కౌన్సిలర్లు మద్దతునిచ్చారు. ఇక్కడ 12 మంది కౌన్సిలర్లు వున్నారు. ఐదుగురు బిఆరెస్, ఐదుగురు కాంగ్రెస్, ఒకరు భాజపా, ఒకరు ఇండిపెండెంట్ వున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కి తొమ్మిది మంది కౌన్సిలర్ల మద్దతు లభించింది.

# షాపింగ్ మాల్‌పై నుంచి దూకి మహిళ ఆత్మహత్య

**రంగారెడ్డి** కూకట్పల్లి వై జంక్షన్లోని చెన్నై సిల్క్స్ షాపింగ్ మాల్ పై నుండి దూకి రమణమ్మ(50) అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు షాపింగ్ మాల్ లో నాలుగు సంవత్సరాలుగా హౌస్ కీపింగ్ ఉద్యోగం చేస్తోంది. సోమవారం ఈ రోజు 2వ ఫ్లోర్ లో పని చేయాల్సి ఉండగా, షాపింగ్ మాల్ పైకి ఎక్కి కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంది.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# షాపింగ్ మాల్‌పై నుంచి దూకి మహిళ ఆత్మహత్య

**రంగారెడ్డి** కూకట్పల్లి వై జంక్షన్లోని చెన్నై సిల్క్స్ షాపింగ్ మాల్ పై నుండి దూకి రమణమ్మ(50) అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు షాపింగ్ మాల్ లో నాలుగు సంవత్సరాలుగా హౌస్ కీపింగ్ ఉద్యోగం చేస్తోంది. సోమవారం ఈ రోజు 2వ ఫ్లోర్ లో పని చేయాల్సి ఉండగా, షాపింగ్ మాల్ పైకి ఎక్కి కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంది.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# నూతన మెడికల్ కాలేజికి 108 కోట్లు

**– మంత్రి తుమ్మల**

**ఖమ్మం** నగరంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. ప్రస్తుతం మెడికల్ కాలేజీ అడ్మిషన్స్,అవసరాలు,సమస్యలు తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తాత్కాలిక కాలేజీగా పాత కలెక్టరేట్ ఏర్పాటు చేసి నడిపిస్తున్నము. వారి వసతులు సౌకర్యాలు తెలుసుకొని భవిష్యత్తులో నూతన నిర్మాణానికి కావాల్సిన స్థలం, భావనల విషయంలో కలెక్టర్ ,మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నివేదిక తయారు చేయాలి. 108 కోట్లతో నూతన మెడికల్ కాలేజీ నిర్మాణానికి నిధులు వస్తాయి. అందువల్ల భవిష్యత్ తరాలు మెచ్చే విధంగా అందరికీ సౌకర్యవంతమైన మెడికల్ కాలేజీ నిర్మించాలని అన్నారు.

# కేసీఆర్ పోరాటం వల్లే తెలంగాణ వచ్చింది



**ఖమ్మం** ప్రభుత్వ పథకాలు ఇవ్వడంలో మంత్రులు ఎందుకు తడబడుతున్నారని ఎమ్మెల్సీ తాత మధుసుధన్ ప్రశ్నించారు.సోమవారం నాడు అయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 60 రోజులు అయింది. బి.ఆర్.ఎస్ పార్టీ కంటే మేము మెరుగ్గా పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. ప్రజలకు చెప్పిన మాటలను మేము రిపీట్ చేస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ ఏమీ ప్రకటించిందో యువత గమనించాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. కానీ భట్టి విక్రమార్క మేము అలా అనలేదు అంటున్నారు. ప్రభుత్వ పథకాలు ఇవ్వడంలో ఎందుకు తడబడుతున్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్న బి.ఆర్.ఏస్ ప్రభుత్వంలో రైతు బంధు సరైన సమయంలో వేశామని అన్నారు. ఎన్నికల ముందు రైతు బంధు ఇవ్వద్దని ఎన్నికల కమిషన్ కు లెటర్ ఇచ్చారు. జనవరి నెల పెన్షన్లు కూడా ఇంతవరకు రాలేదు. 4,000 కాదు మేము ఇంతకు ముందు ఇచ్చిన 2,000 ఇవ్వండి అని అడుగుతున్నము. ఫ్రీ కరెంట్ కాదు ముందు కట్టింగ్ లేకుండా కరెంట్ ఇవ్వండి. పక్క రాష్ట్రం వాళ్ళ బూతుల సంస్కృతి తీసుకు వచ్చారు. ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి బూతులు మాట్లాడే కొత్త సంస్కృతి తీసుకొచ్చాడు. కేసీఆర్ ను రాంద్రా అని పిలుస్తున్నాడు. చంద్రబాబు నీకు ట్రైనింగ్ ఇచ్చిన వాడేగా. చంద్ర బాబు ఎప్పుడన్నా అలా మాట్లాడమని చెప్పాడా అని ప్రశ్నించారు. నిన్ను మాట్లాడమని ఆయన నీకు చెప్పాడా. కాంగ్రెస్ బాధ్యతలు తప్పించుకోవడం కోసం బి.ఆర్.ఏస్ మీద బురద చల్లుతున్నరు. పద్మశ్రీ, పద్మ విభూషణలు వచ్చాయని ప్రముఖులకు సన్మానాలు చేశారు. రాజకీయ నాయకులు అన్ పార్లమెంటరీ వర్డ్స్ మాట్లాడకూడదని వెంకయ్య నాయుడు చిరంజీవి ముఖ్యమంత్రికి చురకలు అంటించారు. తెలంగాణ కోసం నువ్వు కొట్లాడలేదు. తెలంగాణ కోసం కొట్లడిన వారిని కొట్టించినవని అన్నారు. చంద్ర బాబు నాయుడుతో కేసీఆర్ అంటకాగినడు అంటున్నావు. చంద్ర బాబు సారథ్యంలో నువ్వు ట్రైనింగ్ అయ్యావు. కేసీఆర్ గదిలో కోటల్లో ఉన్నాడు వందల ఏకరల్లో ఫామ్ హౌస్ ఏర్పాటు చేసుకున్నాడు అన్నారు. మరి మల్లు భట్టి విక్రమార్క ఇప్పుడు అదే కోటలో ఉంటున్నాడు. బి.ఆర్.ఏస్ ప్రభుత్వంలో నర్స్ పోస్టులు ఇచ్చాము. ఎన్నికల కోడ్ వల్ల వాయిదా పడ్డాయి. కేసీఆర్ పోరాటం వల్లే తెలంగాణ వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల తరువాత దేశంలో కాంగ్రెస్ కనుమరుగవుతుంది. కాంగ్రెస్ పార్టీ కొన ఊపిరితో ఉంది.. ఉత్తర ప్రదేశ్ లో ఒక్క సీటు కూడా గెలవదని అన్నారు. పక్క రాష్ట్రంలో అరాచక పాలన ఉన్నది. అక్కడి లెక్క.. ఇక్కడ కూడా అరాచక పాలన చేస్తున్నారు. మీ బెదిరింపులకు భయపడే పార్టీ కాదు బి.ఆర్.ఏస్ పార్టీ. రాబోయే రోజుల్లో మీ ఆశలు నెరవెరక పోతే తెలంగాణ ప్రజలతో మేము ఉంటామని అన్నారు.

# కరీంనగర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో రసాభాస

**కరీంనగర్** కరీంనగర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో రసాభాసగా మారింది. గతంలో మంత్రిగా ఉన్నప్పుడు గంగుల చెంచా గాళ్ళకి విలువ ఇచ్చారంటూ ఆవేదన ఒక కార్యకర్త వ్యక్తం చేసాడు. కార్యకర్తలకు గుర్తింపు లేదంటూ సమావేశం మధ్యలో ఉద్యమకారుడు , పార్టీ కార్యకర్త కామారపు శ్యామ్ కిసాన్ నగర్ నిలదీసాడు.

# త్వరలోనే వర్క్ ఆథరైజేషన్ బిల్లుకు ‘సెనెట్’ ఆమోదం

**– సుమారు లక్ష మంది భారతీయులకు లబ్ది**

**న్యూ ఢిల్లీ :** హెచ్-4 వీసాదారులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఆ సమయం రానే వచ్చేసింది. వారికి ఊరటనిచ్చే ఒక శుభవార్తను అమెరికా ప్రకటించింది. త్వరలోనే వర్క్ ఆథరైజేషన్ బిల్లుకు ‘సెనెట్’ ఆమోదం తెలపనున్నట్టు పేర్కొంది. దీంతో.. సుమారు లక్ష మంది భారతీయులకు లబ్ది చేకూరుతుంది. ఈ విషయంపై ఆదివారం అమెరికన్ సెనెట్‌లో రిపబ్లికన్స్, డెమోక్రాట్స్ మధ్య సుదీర్ఘ చర్చ సాగింది. ఫైనల్‌గా ఈ చర్చల్లో భాగంగా.. ‘జాతీయ భద్రతా ఒప్పందానికి’ ఆమోదం తెలిపేందుకు ఇరు వర్గాలు తమ అంగీకారం తెలిపాయి.
**ఇంతకీ హెచ్-4 వీసా ఏంటి? :** హెచ్-1బీ వీసా కలిగిన వారి కుటుంబ సభ్యులకు (భాగస్వామ్యులు, 21 ఏళ్లలోపు వయసున్న పిల్లలు) అమెరికాలో ఉద్యోగం చేసుకోవడానికి వీలుగా హెచ్-4 వీసాలు జారీ చేయడం జరుగుతుంది. అయితే.. ఇది అంత సులువైన ప్రక్రియ కాదు. ముందుగా ఈ వీసా కలిగిన వాళ్లు ‘ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్’ (ఇంఅ), ‘ఐ-765’ కోసం తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలి. ఈ ప్రక్రియ మొత్తం పూర్తయ్యి.. ఆథరైజేషన్ వస్తేనే ఆ అగ్రరాజ్యంలో ఉద్యోగం చేసుకోవడానికి అవకాశం లభిస్తుంది. అయితే.. ఈ మొత్తం ప్రాసెస్ పూర్తవ్వడానికి ఏకంగా ఏడాది సమయం పడుతుంది. ఈ దెబ్బకు.. హెచ్-4 వీసాదారులు తమ ఉద్యోగ అవకాశాల్ని కోల్పోవాల్సి వస్తోంది. ఈ అంశంపై అభ్యంతరాలు వ్యక్తమైన తరుణంలో.. ప్రస్తుతం ఉన్న నిబంధనలను మార్చారు. ‘ఆటోమెటిక్ వర్క్ ఆథరైజేషన్’ కల్పించేలా ఒక కొత్త బిల్లును రూపొందించారు. ఈ బిల్లుకు త్వరలోనే ఆమోదం తెలపనున్నట్లు వైట్‌హౌస్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడుతూ.. “కొన్ని దశాబ్దాల వెనక్కు వెళ్లి చూస్తే, ఇమ్మిగ్రేషన్ వ్యవస్థ విచ్ఛిన్నమైంది. ఇప్పుడు దానిని సరిచేసే సమయం ఆసన్నమైంది. కొత్తగా తీసుకొస్తున్న ఈ బిల్లు అమెరికాను బలోపేతం చేయడంతో పాటు సరిహద్దులను సురక్షితం చేస్తుంది. అమెరికాకు అనుగుణంగా.. చట్టబద్ధంగా వలసలకు అవకాశం కల్పిస్తుంది” అని చెప్పుకొచ్చారు.
ట్రంప్ ఆంక్షలు నిజానికి.. బరాక్ ఒబామా అమెరికా అధ్యక్షుడిగా ఉన్నన్నపుడు 2015లోనే హెచ్-4 వీసాదారులకు ఉద్యోగాలు చేసుకోవడానికి అవకాశాలు కల్పించారు. కానీ.. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై ఆంక్షలు విధించారు. ఆ దెబ్బకు ఎంతోమంది భారతీయులు తమ ఉద్యోగవకాశాల్ని కోల్పోయారు. ఇప్పుడు ఈ ఆంక్షల్ని ఎత్తివేస్తూ.. బైడెన్ ప్రభుత్వం కొత్త బిల్లుని తీసుకొచ్చింది. ఈ కొత్త విధానం ద్వారా.. హెచ్-4 వీసాదారులకు తమ జీవిత భాగస్వామి పనిచేసే ప్రాంతంలోనే ఉద్యోగం చేసే అవకాశం లభిస్తుందని వైట్‌హౌస్ వెల్లడించింది.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం పాటించకపోతే తగిన చర్యలు

**తిరుపతి** తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం పాటించాకపోతే తగిన చర్యలు తీసుకుంటామని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ హెచ్చరికలు జారీ చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం ఉదయం ఐదు గంటల నుండి మస్టర్ పాయింట్ల వద్ద పారిశుధ్య కార్మికుల అటెండెన్స్ వివరాలను, కొన్ని ఏరియాల్లో పరిశుధ్యం, కొన్ని దుఖాణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు.

తిరుపతి నగరంలోని తిరుచానూర్ రోడ్డు, రేణిగుంట రోడ్డు, ఓల్డ్ రేణిగుంట రోడ్డు, శ్రీనివాసపురం, నారాయణపురం సర్కిల్ మస్టర్ పాయింట్ల వద్ద హాజరు పట్టికను కమిషనర్ పరిశీలించడం జరిగింది. లక్ష్మీపురం సర్కిల్లో ఒక బార్ వద్ద సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గ్లాసులు విక్రయిస్తూ కనబడడంతో కమిషనర్ ఆదేశాల మేరకు ఐదు వేలు జరిమానా విధించడం జరిగింది. అదేవిధంగా రేణిగుంట రోడ్డులో రెండు దుఖాణాల ముందు చేత్త వేసి వుండడంతో ఆ రెండు దుఖాణాలకు రెండు వేలు చొప్పున కమిషనర్ ఆదేశాల మేరకు జరిమాన విధించడం జరిగింది. శ్రీనివాసపురంలో పర్యటిస్తూ కాలువల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా అక్కడున్న ప్రజలతో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, చెత్తను ఎక్కడంటె అక్కడ వేయకుండా, పారిశుధ్య సిబ్బందికి తడి,పొడి చెత్తను వేరు వేరుగా అందించాలన్నారు. కొన్ని దుఖాణాలను పరిశీలిస్తూ సింగిల్ యూజ్ నిషేదిత ప్లాస్టిక్ ఉత్పత్తులను అమ్మినా, ఉపయోగించిన జరిమానాలతో బాటు తగు చట్టబద్ద చర్యలు తీసుకుంటామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి పాల్గొన్నారు

# విశ్వాస పరీక్షలో చంపాయ్ సోరెన్ విజయం

మంది సభ్యులు ఉన్నారు. బలపరీక్షలో వీరంతా ఓటింగ్‌లో పాల్గొని.. ప్రభుత్వాన్ని నిలబెట్టుకున్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను విపక్ష బీజేపీ ప్రలోభాలకు గురిచేస్తుందని హైదరాబాద్ తరలించారు. రెండు రోజుల అనంతరం ఆదివారం సాయంత్రం హైదరాబాద్ నుంచి బయలుదేరిని 37 మంది ఎమ్మెల్యేలు రాంచీకి చేరుకున్నారు. మనీ ల్యాండరింగ్ కేసులో అరెస్టైన మాజీ సీఎం హేమంత్ సోరెన్ విశ్వాస పరీక్షలో ఓటు వేసేందుకు పీఎంఎల్ఏ కోర్టు అనుమతించింది. అసెంబ్లీలో సభ్యుడిగా ఓటు వేసే హక్కు ఆయనకు ఉందని స్పష్టం చేసింది. దీంతో హేమంత్ సోరెన్ సోమవారం ఓటింగ్‌లో పాల్గొన్నారు.

# పంజాగుట్ట మాజీ సీఐ దుర్గారావు అరెస్ట్

ఇదే కేసులో బొదన్ సీఐ ప్రేము కుమార్ ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రేమ్ కుమార్ షకీల్ కొడుకు విదేశాలకు వెళ్లేందుకు సహరించినట్లు తెలిసింది. దుర్గారావును సస్పెండ్ చేసిన తర్వాత ఆయన పరారీలో ఉన్నారు. చిరవరికి దుర్గారావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బేగంపేటలోని ప్రజాభవన్ వద్ద షకీల్ కొడుకు సోహెల్ నిర్లక్ష్యంగా అత్యంత వేగంగా కారు నడిపి బారికేడ్లను ఢీకొట్టాడు.పంజాగుట్ సీఐ సోహెల్ కు బదులు మరో వ్యక్తిపై కేసు నమోదు చేశారు. దీంతో పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి సీఐని సస్పెండ్ చేశారు. 17 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. సోహెల్ గతంలో కూడా రాష్ డ్రైవింగ్ చేసి ఒకరి మరణానికి కారణమైనట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే అప్పుడు షకీల్ ఎమ్మెల్యేగా అధికార పార్టీలో ఉండడంతో సోహెల్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలుస్తోంది. బేగంపేట ప్రజాభవన్ వద్ద సోహెల్ నిర్లక్ష్య డ్రైవింగ్ కేసులో పోలీసులు బలిపశువులుగా మారారు. దుర్గారావు షకీల్ చెప్పినట్లు వినడంతో మొదటికే మోసం అయినట్లు తెలుస్తోంది. కొంత మంది పోలీసులు అధికారంలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలకు తొత్తులుగా వ్యవహరిస్తారు. ఆ తర్వాత బుక్ అయి పోతారు. అంతేకాకుండా పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో జరుగుతున్న అవకతవకలను గమనిస్తున్న ఉన్నతాధికారులు సిబ్బంది మొత్తాన్ని బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

# ఖమ్మం నుంచి పోటీ చేయండి

లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి పోటీ చేయాలని కోరినట్లు వెల్లడించారు. ఈ అంశంపై రాష్ట్ర పార్టీ తీర్మానం చేసినట్లు ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన, చేయబోతున్న గ్యారంటీలను సోనియాకు వివరించామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. గడిచిన రెండు నెలల్లో 15 కోట్ల జీరో టికెట్లు రికార్డయ్యాయని తెలిపారు.

త్వరలోనే మరో రెండు పథకాల(రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్)ను అమలు చేయబోతున్నట్లు చెప్పామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందిస్తున్నట్లు తెలిపామన్నారు భట్టి విక్రమార్క. పథకాల అమలు తీరుపై సోనియా గాంధీ అభినందనలు తెలియజేశారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు సాధించేందుకు వీలుగా ప్రయత్నిస్తున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే అన్ని రకాలుగా సన్నాహాలు పూర్తి చేసినట్లు సోనియాకు వివరించారు. ఈ క్రమంలోనే ప్రతి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని, వాటిపై పూర్తిస్థాయిలో కసరత్తు చేసి బలమైన అభ్యర్థులను ఎంపిక చేస్తామని వివరించారు.

# కవితకు ఈడీ సమన్లపై సుప్రీంలో విచారణ

నళినీ చిదంబరం, అభిషేక్ బెనర్జీల కేసులతో ఈ పిటిషన్ ను సర్వోన్నత న్యాయస్థానం జత పరిచిన విషయం తెలిసిందే. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించి ఈడీ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఈ కేసులో పలువురిని అరెస్ట్ చేసిన దర్యాప్తు సంస్థ మరికొందరికి నోటీసులు ఇచ్చింది.

ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను సైతం ఈడీ ప్రశ్నించింది. అయితే, మరోసారి విచారణకు రావాలని ఈడీ నోటీసులు ఇవ్వగా కవిత గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మహిళల విచారణలో సీఆర్పీసీ నిబంధనలు పాటించడం లేదని ఆరోపిస్తూ ఆమె సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.

### సమన్లు జారీ చేయమని చెప్పారు

కవిత పిటిషన్ పై సోమవారం విచారణ సందర్భంగా కవిత సమన్లు తీసుకోవడం లేదని, విచారణకు రావడం లేదని ఈడీ తరఫు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు. ఈ క్రమంలో కవిత తరఫు న్యాయవాది కపిల్ సిబల్ జోక్యం చేసుకుంటూ సమన్లు ఇక జారీ చేయబోమని గత విచారణలో చెప్పారని అన్నారు. అయితే, అది ఒక్కసారికే పరిమితమని ప్రతీసారి కాదని ఈడీ తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలో ఈడీ నోటీసులే చట్ట విరుద్ధమని తుది విచారణ చేపట్టాలని కపిల్ సిబల్ న్యాయస్థానాన్ని కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది. ఆ రోజు విచారణలో అన్ని విషయాలు పరిశీలిస్తామని జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం స్పష్టం చేసింది.

# జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

ఏడాది జూన్ 1 నుంచి ఒకటో తరగతి నుంచి ఐబీ విధానం ప్రవేశపెడతాం. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా విద్యా బోధన ఉంటుంది.' అని గవర్నర్ తెలిపారు.

### - వైద్యం, వ్యవసాయ రంగాల్లో వృద్ధి

'రాష్ట్రంలో 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్స్, 1,142 పీహెచ్సీలు, 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేశాం. నాడు - నేడు ద్వారా ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. ఇప్పటివరకూ 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించాం. ఇప్పటివరకూ 1.3 కోట్ల గ్రామీణ రోగులకు ఇంటి వద్దే సేవలందించాం. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా జగనన్న ఆరోగ్య సురక్షను అమలు చేస్తున్నాం.' అని గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. అలాగే, రైతులు రాష్ట్రానికి వెన్నెముక అని.. రాష్ట్రంలో 10,778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామని 53.53 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రూ.33 వేల కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామని అన్నారు.

### ఆక్వా హబ్ గా ఏపీ

రొయ్యల ఉత్పత్తిలో 75 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ ఆక్వా హబ్ ఆఫ్ ఇండియాగా పేరొందిందని గవర్నర్ నజీర్ అన్నారు. 'రూ.50.30 కోట్లతో 35 ఆక్వా ల్యాబ్స్ ఏర్పాటు చేశాం. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానంలో ఉంది. వేటకు వెళ్లి మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం ఇస్తున్నాం.' అని పేర్కొన్నారు.

### మహిళా సాధికారత దిశగా

ప్రభుత్వం మహిళా సాధికారత, శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని గవర్నర్ తెలిపారు. 'వైఎస్సార్ ఆసరా ద్వారా 78.84 లక్షల మంది మహిళలకు రూ.25,571 కోట్లు అందించాం. వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా 6.4 లక్షల మంది గర్భిణీలు, 28.62 లక్షల మంది పిల్లలకు లబ్ధి కలుగుతోంది. వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా 66.43 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నాం.' అని చెప్పారు. అలాగే, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని.. ఇప్పటివరకూ 74.01 శాతం పనులు పూర్తైనట్లు చెప్పారు. అవుకు ప్రాజెక్ట్ రెండో టన్నెల్ పూర్తి చేశామని పేర్కొన్నారు. పులిచింతల నిర్వాసితులకు రూ.142 కోట్లు చెల్లించినట్లు వివరించారు.

### 30 నెలల్లో భోగాపురం

రాష్ట్రంలో ఐటీ, విమానయాన, పర్యాటక రంగంలో వృద్ధి సాధించామని గవర్నర్ తెలిపారు. మరో 30 నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. 'ఐటీ రంగాన్ని ప్రోత్సహించేలా ఐటీ పాలసీ ప్రవేశపెట్టాం. 200 ఎడబ్ల్యూ డేటా సెంటర్ కోసం రూ.14,694 కోట్లు పెట్టుబడి. మధురవాడలో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ ఏర్పాటు చేశాం. పర్యాటక రంగం అభివృద్ధికి ప్రత్యేక పాలసీ తెచ్చాం. 7,290 మందికి ఉపాధి కల్పించేలా రూ.3,685 కోట్ల పెట్టుబడితో చర్యలు చేపట్టాం.' అని వివరించారు.

### ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహం

విజయవాడలో ప్రపంచంలోనే ఎత్తైన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరిగిందని.. ఇది అభినందనీయమని గవర్నర్ అన్నారు. 18.8 ఎకరాల్లో 206 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రూ.404.35 కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. దీని ఏర్పాటుపై సీఎం జగన్, రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నామని అన్నారు. చివరగా బాపూజీ మాటలతో గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## రేవంత్ రెడ్డిపై బూతులతో

# విరుచుకుపడిన బాల్క సుమన్

రేవంత్ రెడ్డిపై రెచ్చిపోయారు. ఘాటు విమర్శలు చేశారు. అనేక ఆరోపణలను సంధించారు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో సంబోధిస్తూ ఎదురుదాడికి దిగారు. కాంగ్రెస్ పార్టీకి పెద్ద పాలేరుగా అభివర్ణించారు. మంచిర్యాల నియోజకవర్గం సమీక్ష సమావేశంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కేసీఆర్‌పై విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి అంశాన్ని బాల్క సుమన్ ప్రస్తావించారు. ఎన్నో ఏళ్ల పాటు పోరాడి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి రండగా చెప్పడాన్ని తప్పుపట్టారు. రేవంత్ రెడ్డిని చెప్పు తీసుకుని కొడతానంటూ బాల్క సుమన్ హెచ్చరించారు. అసభ్య పదజాలంలో విరుచుకుపడ్డారు. తమకు సంస్కారం అడ్డుగా వస్తోందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డీ ఖబద్దార్ అంటూ సవాల్ విసిరారు. తమ ప్రభుత్వం లేకపోయినా సరే కేసీఆర్ జోలికి వస్తే తొక్కి పడేస్తాం అంటూ హెచ్చరించారు. రేవంత్ రెడ్డిపై ఘాటు పదజాలంతో విమర్శలు గుప్పించిన బాల్క సుమన్‌పై క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయి. రేవంత్ రెడ్డిని దూషించారంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా బాల్క సుమన్‌పై ఐపీసీలోని 294-బీ, 504, 506 కింద కేసులు పెట్టారు.

# జగన్ అర్జునుడు కాదు అక్రమార్జనుడు

అప్పుల్లో ముంచాడు. జగన్ నాశనం చేసిన రాష్ట్రాన్ని పున:నిర్మించుకోవడంలో మీ అందరి సహకారం కావాలి' అన్నారు చంద్రబాబు.

### జలగలా ప్రజల రక్తాన్ని తాగుతున్నాడంటూ ఫైర్

జగన్ ఇచ్చేది పదయితే దోచుకునేది తొంభై అని, తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచడంతో విద్యుత్ వినియోగదారులపై రూ.64 వేల కోట్ల భారం పడిందన్నారు చంద్రబాబు. మద్యంపై జగన్ దోచుకుంటున్నారని ఒక క్వార్టర్ మందులో రూ.150 లు జగన్ రెడ్డి కమీషన్ కొట్టేస్తున్నారంటూ మండిపడ్డారు. జగన్ అనే జలగ ఏడాదికి రూ.54 వేల రూపాయలు మద్యం తాగేవారి నుంచి దోచేస్తున్నారని సెటైర్లు వేశారు. రాష్ట్రంలో జే బ్రాండ్ల మందు తాగిన 30 లక్షల మంది అనారోగ్యం పాలు కాగా, 30 వేల మంది ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆరోపించారు. ఇంటిపై పన్ను, చెత్త పన్ను, ఆర్టీసీ ఛార్జీలను పెంచడంతో పాటు పంచభూతాలను మింగేసే అక్రమార్జనుడు జగన్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### నిత్యవసర సరుకుల ధరలన్నీపెరిగాయి

నాడు పెట్రోల్ రూ.76 ఉంటే నేడు రూ.111, నాడు డీజిల్ రూ.70 ఉంటే రూ.99కి చేరిందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నది జగన్ సర్కార్ అని విమర్శించారు. నాడు గ్యాస్ సిలెండర్ రూ.726 నేడు ఇప్పుడు రూ.1175.. రూ.200 వచ్చే కరెంట్ బిల్లు నేడు రూ.1000కి చేరిందన్నారు.

మద్యం, కేబుల్ బిల్లు రెట్టింపు అయ్యాయి. ఐదేళ్లలో రూ.12 లక్షల కోట్లు అప్పు చేసిన జగన్ రెడ్డి త్వరలోనే జైలుకెళతాడని చంద్రబాబు జోస్యం చెప్పారు. నేడు ఇసుక బంగారమైపోయిందని, కేజీల లెక్కన అమ్ముతున్నారని పేర్కొన్నారు. సామాన్యుడు ఇళ్లు కట్టుకేనే పరిస్థితి లేదని, మరోవైపు రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతలమయమేనని చెప్పారు. రాష్ట్రానికి ఆదాయం పెంచాలంటే అమరావతి లాంటి రాజధానిని కట్టాలని, రైతులు 33 వేల ఎకరాలు ఇస్తే దాన్ని జగన్ నాశనం చేశారని చంద్రబాబు ఆరోపించారు.

### ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు.. పేదలకు ఇళ్లు

యువతకు ఏడాదికి 4 లక్షల చొప్పున 5 ఏళ్లలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. జగన్ రెడ్డి యువతను హోటల్లో సర్వర్లుగా చేయాలనుకుంటే తాను యువతను ఐటీ ఇంజనీర్లుగా, పారిశ్రామికవేత్తలుగా చూడాలన్నది తన ఆకాంక్ష అన్నారు. ఉద్యోగం వచ్చే వరకు తల్లిదండ్రులపై ఆధారపడకుండా యువతకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తా అన్నారు.

తెలుగు మహిళలు పేదరికం నుంచి బయటపడేలా నెలకు రూ.1500 లు వారి అకౌంట్లలో వేస్తాం. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి వేస్తామన్నారు. దీన్ని ఏడాదికి లక్షా 50 వేలు చేసేలా మార్గం చూపిస్తాం. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది ఆడపిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. టిడ్కో ఇళ్లు పూర్తిచేసి ప్రతీ ఒక్క లబ్దిదారుడికి ఇచ్చే బాధ్యత తమదేనన్నారు. 200 ఫించన్ ను 2000 చేసిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు.

# రేవంత్ సర్కార్ కూలిపోతుంది

కాంగ్రెస్‌కు ఒక్క ఎంపీ కూడా ఉండరంటూ విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు.2029 ఎన్నికల తర్వాత కూడా తాను ఎంపీగానే ఉంటానన్న విజయ సాయిరెడ్డి కానీ కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఎంపీ కూడా ఉండరని వ్యాఖ్యానించారు. 2014 ఎన్నికల్లో అమేథీలో రాహుల్ గాంధీ ఓడిపోయారన్న విజయసాయిరెడ్డి 2024 ఎన్నికల్లోనూ ఆయన ఓటమి ఖాయమన్నారు. 2029 నాటికి దేశం కాంగ్రెస్ ముక్త భారత్ అవుతుందని వ్యాఖ్యానించారు.

ఇక అబద్ధాలు చెప్పడం కాంగ్రెస్ పార్టీ నైజమన్న విజయసాయిరెడ్డి.. అబద్ధాలు చెప్పే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందంటూ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలను నియమించడం ఆ తర్వాత వైఎస్ జగన్ లక్ష్యంగా షర్మిల విమర్శలు సంధిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని విజయసాయిరెడ్డి టార్గెట్ చేసుకున్నారు. కుటుంబాలను చీల్చడం కాంగ్రెస్ పార్టీ నైజమని మండిపడ్డారు. విభజన సమయంలో ఏపీకి అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మళ్లీ తమను విమర్శిస్తోందని అన్నారు ప్రత్యేకహోదాపై చిత్తశుద్ధి ఉంటే విభజన చట్టంలో ఎందుకు పెట్టలేదని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ఉద్దేశం ఏనాడూ లేదని ఇప్పుడు దాన్నొక ఒక ఎన్నికల అంశంగా మార్చాలని చూస్తోందని అన్నారు.

# టీఎస్ పీఎస్సీకి కొత్త అధికారులు

**హైదరాబాద్ :** టీఎస్‌పీఎస్సీ సెక్రటరీగా నవీన్ నికోలస్ తెలంగాణలో తొమ్మిది మంది ఐఏఎస్ అధికారులను, ఒక ఐఎఫ్ఎస్ అధికారిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఫిబ్రవరి 5న ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్‌ను బదిలీ చేసి, ఆ స్థానంలో ఎస్సీ గురుకుల విద్యాలయాల కార్యదర్శి నవీన్ నికోలస్‌ను నియమించింది. నికోలస్ గతంలో గిరిజన సంక్షేమశాఖ అదనపు సంచాలకుడిగా పని చేసినప్పుడు గురుకుల నియామక బోర్డు కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో గురుకుల పోస్టుల భర్తీ ప్రక్రియ పర్యవేక్షించిన అనుభవం ఉంది. ఐఎఫ్ఎస్ అధికారి వీఎస్ ఎన్వీ ప్రసాద్ పౌరసరఫరాల సంచాలకునిగా నియమితులయ్యారు.

9 మంది బదిలీలు అధికారులు వీరే..? వివాద అధికారిగా విమర్శలు ఎదుర్కొంటున్న సమాచారశాఖ కమిషనర్ కె.అశోక్‌రెడ్డికి ఉద్వాసన పలికింది. ఆయన స్థానంలో ఎం.హన్మంతరావును నియమించింది. అశోక్‌రెడ్డికి హార్టికల్చర్ డైరెక్టర్ బాధ్యతలు అప్పగించింది. ? జూపార్క్ డైరెక్టర్ వీఎస్ఎన్వీ ప్రసాద్‌కు సివిల్ సప్లయ్ డైరెక్టర్‌గా నియమించింది.? చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ బి.బాలమాయదేవిని బీసీ వెల్ఫేర్ కమిషనర్‌గా నియమించింది.? టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ అనితా రామచంద్రన్‌ను పంచాయతీరాజ్ కమిషనర్‌గా బదిలీ చేసింది.? వ్యవసాయ కమిషనర్ బి.గోపీని ఫిషరీస్ కమిషనర్‌గా నియమించింది. ?

క్రైస్తవ మైనారిటీ సంస్థ ఎండీ ఎ.నిర్మలకాంతి వెస్లీని స్త్రీ శిశుసంక్షేమశాఖ కమిషనర్‌గా నియమించింది.? పంచాయతీరాజ్ కమిషనర్ ఎం. హనుమంతరావును సమాచారా, పౌరసరఫరాల కమిషనర్‌గా నియమించింది. ? ఇక ఇటీవలే ఐఏఎస్‌గా పదోన్నతులు పొంది వెయిటింగ్‌లో ఉన్న కె.సీతాలక్ష్మి, జి.ఫణీంద్రరెడ్డిలకు పోస్టింగులు ఇచ్చింది. సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శిగా సీతాలక్ష్మిని, ఫణీంద్రరెడ్డిని చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

# ఏపీ అసెంబ్లీ సమావేశాలు షురూ

**విజయవాడ** ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. అసెంబ్లీకి వచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్ కు సీఎం జగన్ మోహన్ రెడ్డి, స్పీకర్ తమ్మినేని సీతారాం స్వాగతం పలికారు.అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగిస్తూ విజయవాడలో బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించాం. సాంఘిక న్యాయం, సమానత్వం కోసం మా ప్రభుత్వం పనిచేస్తోంది. మా ప్రభుత్వం ఇప్పటివరకు 4 బడ్జెట్లు ప్రవేశపెట్టింది.. ఇచ్చిన హామీలను మా ప్రభుత్వం అమలు చేసింది. రైతుల, యువత, నేత కార్మికులు, వృద్ధులు, మహిళలు ఆర్థికంగా లబ్ధిపొందారు. అధికారంలోకి రాగానే విద్యపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. ఏపీలో మానవాభివృద్ధి సూచిక ప్రమాణాలను పెంచేందుకు నవరత్నాలు ప్రారంభించాం. పేద పిల్లలకు గ్లోబల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నామని అన్నారు.

# బాలశౌరి ఒక బఫూన్

## - మంత్రి అంబటి రాంబాబు ఫైర్

**అమరావతి** అసెంబ్లీ మీడియా పాయింట్ లో మంత్రి అంబటి మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ ఇచ్చిన ప్రతి మాటా నిలబెట్టుకున్నారు. మా టార్గెట్ 175. సీట్లు, నోట్ల ముష్టి కోసం బాబు ఇంటికి పవన్ వెళ్ళాడా? బలశౌరిది ముంచి పోయే తత్వం.. అన్యాయాలు, అక్రమాలు చేశాడు కాబట్టే నో టికెటని అన్నారు. దేశంలోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్సీపీ ప్రభుత్వం. ఇది రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలుసు. 2014-19 వరకు రాష్ట్రాన్ని పరిపాలించిన చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన ఏ వాగ్దానాన్ని అమలు చేయలేదు. ముఖ్యమంత్రి జగన్ గారు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేశారు. ఇది బాబు-జగన్ ల మధ్య ఉన్న తేడా. మా మేనిఫెస్టోను ప్రతి ఇంటికి తీసుకెళ్ళి ఇస్తున్నాం. చంద్రబాబు 2014లో ఇచ్చిన మేనిఫెస్టో ఏకంగా అదృశ్యమైపోయింది. వెబ్ సైట్ లో లేదు. 2014 టీడీపీ మేనిఫెస్టో చూసి సిగ్గుపడాల్సిన పరిస్థితి చంద్రబాబుకు వచ్చింది.అందుకే మాయం చేశారని అన్నారు.

మేనిఫెస్టోలను మాయం చేసిన తత్వం కలిగిన వ్యక్తి చంద్రబాబు.. మేనిఫెస్టోలో హామీలను అమలు చేసి ప్రతి ఇంటికి మేనిఫెస్టోను తీసుకెళ్ళి ఇచ్చిన వ్యక్తిత్వం కలిగిన నాయకుడు జగన్. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన నాయకుడు సీఎం జగనని అన్నారు.

చంద్రబాబు ఇంటికి పవన్ కల్యాణ్ ఉదయం, సాయంత్రం వెళ్లి వచ్చాడంటా... ప్యాకేజీ ముష్టి కోసం వెళ్ళాడా? సీట్లు ముష్టి కోసం వెళ్లాడా?. జనసేన నాయకులు, కార్యకర్తలకు ఒక్కటే చెబుతున్నా... కుక్క తోక పట్టుకుని గోదారి ఈదకండి. చంద్రబాబు మాట విని పవన్ కల్యాణ్ కార్యకర్తల్ని ముంచుతాడు. చంద్రబాబు మీకు ముష్టి వేస్తాడు, ఆ ముష్టి తీసుకునే పరిస్థితి తప్ప గత్యంతరం లేని పరిస్థితి మీకు ఉంది. రోజు తిరగడమే పని తప్ప ఫలితం ఉండదు. చంద్రబాబు 20-25 సీట్లు ఇవ్వడమే గగనం. ఇది అందరికి తెలిసిన సత్యం. జనసేన కార్యకర్తలు ఆలోచించుకోవాలి, మీరు మోసపోతున్నారని అన్నారు.

లోకేష్ బయటకు వస్తే టీడీపీ ఔట్

చిత్రంగా లోకేష్ ఈ మధ్యకాలంలో కనిపించట్లేదు, దాచేసినట్టున్నారు.. ఆయన్ను బయటకు పంపిస్తే టీడీపీ ఔట్ అని చెప్పినట్టున్నారు. లోకేష్ ను దాచేసినా, బయట పెట్టినా టీడీపీ ఔటే.. ఇది వాస్తవం.. పాదయాత్ర చేసిన వీరుడు, సూరుడు అని చెప్పిన లోకేష్ ను తీసుకెళ్ళి పక్కనపెట్టారు .. మీరు పొత్తులు పెట్టుకున్నా, కూటమి కట్టినా రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని పక్కనపెట్టబోతున్నారుని అన్నారు.

బాలశౌరి ఒక బఫూన్

మా పార్టీలో టికెట్ లేని బఫూన్ లు వేరే పార్టీలో చేరతారు, ఇక్కడ టికెట్ లేదని చెప్పిన తర్వాత బఫూన్ బలశౌరి వెళ్లి అక్కడ చేరాడు, కొద్దిగా ఓవర్ గా మాట్లాడాడు.. ఓవరాక్షన్ చేస్తేనే తప్ప అక్కడ గుర్తించమన్నట్టున్నారు. చాలా ప్రగల్భాలు పలికాడు.. చాలా ఓవరాక్షన్ చేశాడు. పవన్ కల్యాణ్ బాలశౌరిని ఉద్దేశించి.. ఇప్పటి వరకు అక్కడుండి ఏంటి ఇంత ఓవరాక్షన్ చేస్తున్నాడు, వీడిని నమ్మొచ్చా అన్నాడు..

బాలశౌరి జీవిత చరిత్ర అంతా మాకు తెలుసు. 2004 నుంచి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి, తెనాలి పార్లమెంట్ లో పోటీ చేసిన దగ్గర నుంచి బాలశౌరి గురించి తెలుసు. బాలశౌరి పుట్టుక దగ్గర నుంచి నేటి వరకు అన్నీ తెలుసు. ఇక్కడ తంతే వెళ్ళి జనసేన ఆఫీస్ లో పడ్డాడు. అన్యాయాలు, అక్రమాలు చేసిన బఫూన్ బాలశౌరి. అన్యాయాలు, అక్రమాలు చేశాడు కాబట్టే టికెట్ రిజెక్ట్ చేశారు. టికెట్ రిజెక్ట్ చేస్తే జనసేన ఆఫీసులో తేలాడు. -ఇప్పుడు జగన్ను దూషించే కార్యక్రమం చేస్తున్నాడు. బాలశౌరిని నమ్మొచ్చా అని పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ అనుకున్నారంటా. బాలశౌరిని ఎవరూ నమ్మరు.. ఎవరినైనా ముంచిపోయే తత్వమే బాలశౌరిది. గత్యంతరం లేక బందరు టికెట్ ఇవ్వొచ్చు ఏమో .. బాలశౌరిది ముంచిపోయే తత్వమని మనకన్నా నాదెండ్ల మనోహర్ కి, పవన్ కల్యాణ్ కు బాగా తెలుసు, రాబోయే కాలంలో మీరే చూస్తారని అన్నారు.

# ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీలను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ఉదయ్ కుమార్ నాగర్



**కర్నూల్** జిల్లాలో ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ(ఎఫ్ఎల్సీ) ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేటి నుంచి ఈనెల 14వ తేదీ వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకప్ ను అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సూచించారు.సోమవారం ఉదయం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రారంభమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి స్థాయి తనిఖీల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... భారత ఎన్నికల కమిషన్ నియమించిన నోడల్ అధికారి( అదనపు కలెక్టర్ రెవిన్యూ) కే సీతారామారావు పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న నాగర్ కర్నూలు పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని వివిధ పార్టీల నాయకుల సమక్షాన చేపడుతున్న ఈవీఎం తనిఖీ కార్యక్రమల వివరాలను అదనపు కలెక్టర్ తో తెలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. భద్రత, తదితర అంశాల ఏర్పాటుపై సూచనలు చేశారు.

కేవలం ఈవీఎంల తనిఖీల విధుల కోసం నిర్వహించిన అధికారులను మాత్రమే, అది కూడా ప్రత్యేక పాసులు జారీ చేసిన వారిని మాత్రమే లోపలికి అనుమతించేలా చర్యలు చేపట్టాలని, ఏ ఒక్కరి సెల్ఫోన్లను అనుమతించొద్దని కలెక్టర్ భద్రత సిబ్బందిని ఆదేశించారు.నాగర్ కర్నూలు జిల్లాలోని అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించిన 1300 ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాలను రానున్న పది రోజుల్లో బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాట్ ల పూర్తిస్థాయి పనితీరు తనిఖీలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈవీఎంల పనితీరు, మాక్ పోలింగ్ తదితర అంశాల ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద భద్రపరిచిన వివి ప్యాట్ల గోదామును కలెక్టర్ తనిఖీ చేసి రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన ఈవీఎంల ప్రత్యేక ఇంజనీర్ అధికారులు అమోద్ కుమార్, జావిద్ అత్తర్, అనీష్ యాదవ్, ఆర్ శీను వారి బృందం, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు జాకిర్ ఆలీ, కార్తీక్ కుమార్, డీటీలు రఘు, బాలరాజ్, ఈడియం నరేష్, ఎన్ఐసి కోఆర్డినేటర్ అర్షద్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బాలకృష్ణ, కురుమయ్య, హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీ అవార్డులు గెల్చుకున్న భారతీయులు

## - శంకర్ మహదేవన్, జాకీర్ హుస్సేన్‌లకు అవార్డులు








సంగీత రంగంలో ప్రతిష్టాత్మకంగా భావించే 66వ గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం రాత్రి అట్టహాసంగా జరిగింది. అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రపంచ దేశాలకు చెందిన సినీ ప్రముఖులు తమ పాటలతో సందడి చేశారు. అంతర్జాతీయ వేదికపై జరిగిన ఈ వేడుకలో భారతీయ సంగీత కళాకారులు శంకర్ మహదేవన్ , జాకిర్ హుస్సేన్ విజయకేతనం ఎగురవేశారు. 'శక్తి' పేరుతో ఈ టీమ్ కంపోజ్ చేసిన 'దిస్ మూమెంట్' ఉత్తమ గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ అవార్డును సొంతం చేసుకుంది. జాన్ మెక్‌లాఫ్లిన్ (గిటార్), జాకిర్ హుస్సేన్ (తబలా), శంకర్ మహదేవన్(సింగర్), గణెళిశ రాజగోపాలన్ (వయోలిన్) ఇలా ప్రతిభ గల ఎనిమిది మంది 'శక్తి' బ్యాండ్ పేరుతో ఈ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది పోటీని ఎదుర్కొని 'శక్తి' టీమ్ విజేతగా నిలిచింది. వీరికి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయి. అలాగే మిడ్ నైట్స్ ఆల్బమ్‌కు గానూ టేలర్ స్విఫ్ట్ ఆల్బమ్ ఆఫ్ ది ఈయర్ పురస్కారం అందుకున్నారు. శంకర్ మహదేవన్ మాట్లాడుతూ 'ప్రతి విషయంలో నాకు ఎంతో ప్రోత్సాహం అందించిన నా భార్యకు ఈ అవార్డును అంకితం చేస్తున్నాను. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నా' అని తెలిపారు.

గ్రామీ - 2024 విజేతలు..

ఉత్తమ ర్యాప్ ఆల్బమ్ - మైఖేల్ (కిల్లర్ మైక్)

ఉత్తమ ఆఫ్రికన్ సంగీత ప్రదర్శన - టైలా (వాటర్)

ఉత్తమ రాక్ సాంగ్, ప్రదర్శన - బాయ్‌జెనియస్ (నాట్ స్టాం÷-రగ్ ఎనఫ్)

ఉత్తమ రాక్ ఆల్బమ్ - పారామోర్ (దిస్ ఇజ్ వై)

ఉత్తమ కామెడీ ఆల్బమ్ - డేవ్ చాపెల్ ( వాట్స్ ఇన్ ఏ నేమ్)

ఉత్తమ కంట్రీ సాంగ్, సోలో ప్రదర్శన - క్రిస్ స్టేప్లెటన్ (వైట్ హార్స్)

మ్యూజిక్ వీడియో - జోనథన్ ÷-లక్రైడ్ ఎమ్ కూపర్ (ఐయామ్ ఓన్లీ స్లీపింగ్)గ్లోబల్ మ్యూజిక్ ప్రదర్శన - జాకిర్ హుస్సేన్, బెలా ఫెక్ (పష్టో)



గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ - శక్తి (దిస్ మూమెంట్) ఉత్తమ క్లాసికల్ సోలో వోకల్ ఆల్బమ్ - జూలియా బూల్లక్, సోలోయిస్ట్ (వాకింగ్ ఇన్ ద డార్క్)

# బ్యాచ్‌లర్ పార్టీ ఇచ్చుకున్న రకుల్

తన అందం, అభినయంతో టాలీవుడ్‌తోపాటు బాలీవుడ్‌లో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది రకుల్ ప్రీత్ సింగ్. టాలీవుడ్‌లో అగ్రహీరోలతో నటించిన ఈ ఢిల్లీ భామ ప్రస్తుతం తన దృష్టిని అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. అయితే ఈ భామ త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటుడు జాకీ భగ్నానీతో రకుల్ ఈ నెల 21న గోవాలో పెళ్లి చేసుకోబోతుంది. ఈ క్రమంలో రకుల్ ప్రీత్ సింగ్ తన స్నేహితులకు బ్యాచిలర్ పార్టీ ఇచ్చింది.థాయ్ లాండ్ వేడుకగా ఈ బ్యాచిలర్ పార్టీ జరుగగా.. ఈ పార్టీకి టాలీవుడ్ హీరోయిన్స్ ప్రగ్యా జైస్వాల్, సీరత్ కపూర్, మంచు లక్ష్మి తదితరులు హాజరయ్యారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఫిబ్రవరి 21న గోవాలోని ఓ రిసార్ట్‌లో కుటుంబసభ్యులు, స్నేహితులు, సన్నిహితుల సమక్షంలో రకుల్ పెళ్లి గ్రాండ్‌గా జరుగనుంది. ఇదిలావుంటే.. రకుల్ ప్రస్తుతం హిందీలో మేరీ పత్నీ కా రీమేక్‌లో నటిస్తోంది. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది.

మరోవైపు తమిళంలో తెరకెక్కుతున్న ఇండియన్ 2 సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తోంది. రకుల్ తెలుగులో చివరగా 2021లో వచ్చిన కొండపొలంలో నటించింది. ఆ తర్వాత హిందీపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది.




# నటి శ్రీదేవి మృతిపై నకిలీ పత్రాలు

## - యూట్యూబర్‌పై సిబిఐ ఛార్జిషీటు

అలనాటి అందాల తార శ్రీదేవి మృతిపై నకిలీ పత్రాలు సృష్టించిన ఓ యూట్యూబర్‌పై ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు సీబీఐ అధికారులు తాజాగా వెల్లడించారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌కు చెందిన దీప్తి అనే మహిళ తాను సోషల్ మీడియాలో ప్రమోట్ అయ్యేందుకు శ్రీదేవి మృతి అంశాన్ని వాడుకున్నట్లు తెలిపారు.శ్రీదేవి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ దీప్తి.. సామాజిక మాధ్యమాల్లో అనేక చర్చలు జరిపింది. ఆ సందర్భంగా ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. శ్రీదేవి మరణంపై తాను సొంతంగా విచారణ జరిపినట్లు తెలిపింది. అందులో యూఏఈ, భారత్ ప్రభుత్వాలు నిజాలను దాచి పెట్టాయని ఆరోపించింది. తన వాదనలకు బలం చేకూర్చేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లేఖలతోపాటు, సుప్రీంకోర్టు, యూఏఈ ప్రభుత్వ డాక్యుమెంట్లను చూపించింది. దీంతో దీప్తిపై ముంబైకి చెందని న్యాయవాది చాందినీ షా.. సీబీఐకి ఫిర్యాదు చేశారు. ఆమె చూపిన పత్రాలన్నీ నకిలీవని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులో దీప్తి లాయర్ భరత్ సురేశ్ కుమార్ పేరును కూడా చేర్చారు. దీంతో రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో దీప్తి చూపిన ప్రధాని, రక్షణ మంత్రి లేఖలు నకిలీవని నిర్ధారించారు. ఈ మేరకు ఆమెపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. మరోవైపు సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేయడంపై దీప్తి స్పందించారు. తన వాంగ్మూలం నమోదు చేయకుండా సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా తనపై మోపిన అభియోగాలకు సంబంధించిన సాక్ష్యాలను కోర్టుకు అందజేస్తానని చెప్పారు.

కాగా, ఈ అంశంలో దీప్తిపై గతేడాది సీబీఐ అధికారులు కేసు నమోదుచేశారు. డిసెంబరు 2న భువనేశ్వర్‌లోని ఆమె నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. దీప్తి ఫోన్, ల్యాప్‌టాప్ సహా పలు డిజిటల్ పరికరాలను సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నటి శ్రీదేవి మరణంపై దీప్తి చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, నకిలీ పత్రాలు సృష్టించారని కోర్టుకు సమర్పించిన నివేదికలో సీబీఐ పేర్కొంది. 2018 ఫిబ్రవరిలో శ్రీదేవి దుబాయ్‌లో మృతి చెందిన సంగతి తెలిసిందే.



# విశ్వంభరలో చిరు సరసన త్రిష

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తున్నాడు. సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. తాజాగా ఈ మూవీ షూటింగ్‌లో చిరంజీవి కూడా జాయిన్ అయ్యాడు. ఇక ఈ సినిమా కోసం చిరంజీవి ఫిజికల్‌గా ఫిట్‌గా తయారయ్యారు. దీనికి సంబంధించి ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన జిమ్ వీడియో వైరల్‌గా మారింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష హీరోయిన్‌గా నటిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపారు. ఇక 'విశ్వంభర' షూటింగ్‌లో చిరంజీవితో పాటు త్రిష కూడా జాయిన్ అయినట్లు వెల్లడించారు. 18ఏళ్ల క్రితం చిరంజీవితో 'స్టాలిన్' సినిమాలో నటించింది త్రిష. మళ్లీ ఇన్నాళ్లకు మెగాస్టార్‌తో జతకట్టనుంది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.



# అక్రమ నిర్మాణాలపై రాజకీయ పాదం

- మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అండగా రాజకీయ నాయకులు
- అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తున్న అవినీతి లీడర్స్
- అభివృద్ధిని మరిచారు, అక్రమాలపై సంపాదనకు మరిగారు




ప్రజాప్రశ్న
అక్రమ నిర్మాణాలకు కేరాఫ్
మల్కాజిగిరి సర్కిల్

**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతికి అక్రమాలకు అడ్డుకట్టావేయడం ఎవరి తరం కావడం లేదు. అక్రమ నిర్మాణాలలో జిహెచ్ఎంసి కే ఆదర్శంగా మారిన మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహార శైలిపై ఉన్నత అధికారులు నిమ్మకు నినేతనట్టుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఉన్న లంచాల ప్రేమ అంతా ఇంత కాదు. ఒక అక్రమ నిర్మాణం కూల్చివేయాలంటే అధికారులకు అసలు మనసు ఒప్పుకోదు ఎందుకంటే ముందుగానే వాళ్లతోనే సెటిల్మెంట్ చేసుకొని నైవేద్యం స్వీకరిస్తారు కాబట్టి అన్న ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మాత్రం వ్యవహారం ఉల్టాగా మారింది రాజకీయ నాయకుల అండదండతో ఎలాంటి అనుమతులు లేకుండా వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో రహదారిపై వెలసిన అక్రమ నిర్మాణం పై అధికారులు కూల్చివేత కార్యక్రమం చేపట్టారు. ఇంకేముంది అసలే రాజకీయ నాయకులకు కనుసైగల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణం దానితో పెద్ద పెద్ద తలకాయలు ఇందులో తలదూర్చాయి. అధికారులకు ఆదేశాలు పోయాయి అక్రమ నిర్మాణం కూల్చవద్దంటూ అధికారులపై బెదిరింపులకు పాల్పడ్డారు రాజకీయ నాయకులు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అభివృద్ధి కంటే అవినీతి అక్రమాలకు కొంతమంది రాజకీయ నాయకులు సై అంటున్నారు. పేరుకే ఖద్దర్ చొక్కాలు వేసుకుంటారు చేసేవన్నీ అవినీతి అక్రమాలే వాటిని ప్రోత్సహించడం వీళ్ళకు ప్రత్యేక విధులుగా అర్హతలుగా భావిస్తారు ఎందుకంటే వీళ్లకు డబ్బుపై ఉన్న ప్రేమ వ్యామోహం లాంటి విచిత్ర పరిస్థితులు ఉన్నాయి. కాబట్టే మల్కాజ్గిరి సర్కిల్ లో విధులు నిర్వహించాలంటే అధికారులు సైతం జంకుతారు ఇక్కడ కొంతమంది రాజకీయ నాయకులు ఊసరవెల్లిలా రంగులు మారుస్తారు ఎప్పుడు ఎవరికి మద్దతు ఇస్తారో అర్థం కాని పరిస్థితి. కానీ వినాయక నగర్ డివిజన్ పరిస్థితి మాత్రం అత్యంత అద్వాన్నంగా మారింది. ఇక్కడ కొంతమంది



రాజకీయ నాయకులు అవినీతి అక్రమాలే తమ ఎజెండాగా పార్టీలను అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడతారు అధికారులను పనిచేయనియరు అసలే అధికారులు అంతంత మాత్రం ఇక్కడ డ్యూటీ చేస్తున్నారు. అంటే అది కూడా చేయనీయకపోవడం సిగ్గుచేటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలి కానీ అవినీతి అక్రమాలు ప్రోత్సహించడం ఏమిటని ప్రజలు మండిపడుతున్నారు.

ఏది ఏమైనా డబ్బే ప్రధానంగా మల్కాజిగిరి సర్కిల్ అధికారుల తీరు మారింది. ఇప్పటికైన అధికారులు డ్యూటీ సరిగ్గా చేస్తారో లేక రాజకీయ నాయకులకు ఒత్తిడికి కి భయపడి అక్రమ నిర్మాణాలు కూల్చకుండా అలాగే వదిలేస్తారో వేచి చూడాలి.

# ప్రభుత్వ కార్యాలయాలు ఫ్లెక్సీలకు నిలయాలు

- కార్యాలయాలలో ఫ్లెక్సీలను ప్రతిరోజు దర్శనం చేసుకుంటున్న ఉన్నత అధికారులు
- ఫ్లెక్సీలను తొలగించాలన్న ఆలోచన అధికారులకు రాకపోవడం బాధాకరం
- పర్యావరణాన్ని పరిరక్షించవలసిన మున్సిపల్ అధికారులే, ముప్పుగా మారారా.?
- ఫ్యూన్ నుండి ఐఏఎస్ స్థాయి అధికారి వరకు ఫ్లెక్సీలను తొలగించాలని అవగాహన లేదా.?
- ప్రభుత్వ ఆఫీసుల్లో అన్ని క్యాలెండర్లే, బయట ఫ్లెక్సీలే

**(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)**

ప్రపంచానికి పొల్యూషన్ భూతం పట్టి మనిషి ప్రాణాలు హరిస్తోంది దానితో శాస్త్రవేత్తలు ఫ్లెక్సీలను, ప్లాస్టిక్ ను నిషేధించాలని పర్యావరణానికి హాని కలిగిస్తుందని అనేకసార్లు హెచ్చరించారు. దానితో కొన్ని రాష్ట్రాలు ఫ్లెక్సీలను నిషేధించాయి వ్యవహరించవలసిన అధికారులు, సిబ్బంది మున్సిపల్ కార్యాలయాలలో యూనియన్ల పేరుతో ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు వేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను కోట్లు ఖర్చుపెట్టి కార్పొరేట్ స్థాయిలో మారుస్తుంటే ఉన్నత అధికారులు సిబ్బంది మాత్రం వాటిని ఫ్లెక్సీలకు, క్యాలెండర్లకు నిలయాలుగా చేస్తూ ప్రభుత్వ





అందులో తెలంగాణ రాష్ట్రం కూడా ఉంది. గత ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ మంత్రి ఫ్లెక్సీల పై నిషేధం విధించారు కానీ ఎక్కడ అమలు కాలేదు. అనేకసార్లు ప్రత్యేకంగా కథనాలు వచ్చిన మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ స్పందించలేదు ఎందుకంటే ప్రతి నాయకుడికి ఫ్లెక్సీల పిచ్చి ఉంటుంది కాబట్టి. ఫ్లెక్సీలను ఎక్కడ వేసిన తొలగించవలసిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది మునిసిపల్ శాఖ కార్యాలయాలలో ఫ్లెక్సీలను ఇష్ట రాజ్యాంగ ఏర్పాటు చేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ శాఖ ఉన్నత అధికారులకు, సిబ్బందికి అసలు సమాజం పట్ల కొంచమైనా బాధ్యత ఉందా.? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఫ్లెక్సీలు వేసుకున్న వారిపై కఠినంగా ఆశయాలను పూర్తిగా దెబ్బతీస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదంతా ఎందుకు సాక్షాత్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోనే పార్టీ కార్యాలయాల ముందు ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు దర్శనమిస్తాయి మరి వీటిని ప్రతిరోజు దర్శించుకునే జిహెచ్ఎంసి కమిషనర్ కు ఉన్నత అధికారులకు వీటిని తొలగించాలని మరి ఎప్పుడు ఏర్పాటు చేయవద్దన్న చిన్నపాటి ఆలోచన రాకపోవడం ప్రజల దౌర్భాగ్యమా లేక అధికారుల ఆలోచన రాహిత్యమా అన్నది అర్థం కాని పరిస్థితి. సికింద్రాబాద్ నార్త్ జోన్ కార్యాలయంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కాదు ప్రతి సర్కిల్ పరిధిలో ఇదే పరిస్థితి నెలకొన్నదని పర్యావరణాన్ని కాపాడాల్సిన అధికారులు, సిబ్బంది వాళ్లే పర్యావరణాన్ని దెబ్బతీయడం వాళ్ళ విజ్ఞతకే తెలియాలి.

ఎంత చదివామన్నది కాదు సమాజానికి ఎంత మంచి చేస్తున్నామన్నది ముఖ్యం ఈ మాత్రం లాజిక్ కూడా ఫ్యూన్ దగ్గర నుండి ఐఏఎస్ చదివిన అధికారుల వరకు కూడా లేకపోవడం తెలంగాణ ప్రజల దౌర్భాగ్యమే. సో ఇప్పటికైన మున్సిపల్ శాఖ ఉన్నత అధికారులు, సిబ్బంది ప్రజల హితం కోసం పర్యావరణం రక్షణ కోసం తమ కార్యాలయాల్లో ఫ్లెక్సీలను తొలగించి మరి ఎప్పుడు వేయకుండా ప్రజలకు ఆదర్శంగా ఉంటారని ఆశిద్దాం.

## అసెంబ్లీలో బిఆర్ఎస్ నేతల బండారం బయటపెడతాం

- మాజీ సిఎస్ సోమేశ్ బూబాగోతం కూడా వెల్లడిస్తాం
- కమిషన్ల కోసమే కెసిఆర్ కాళేశ్వరం నిర్మాణం
- బిఆర్ఎస్ నేత విమర్శలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతల బండిరం బయట పడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. ధరణి పేరుతో కోట్లు దోచుకున్నారని.. వారం రోజుల్లో మాజీ సీఎస్ సోమేష్ కుమార్ 5 వేల ఎకరాల భూమి భాగోతం బయటకు వస్తుందని తెలిపారు. కమిషన్ల కోసమే మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... దక్షిణ తెలంగాణను నట్టేట ముంచి.. ప్రస్తుతం ఇక్కడ తాగునీరు లేకుండా కేసీఆర్ చేశారని మండిపడ్డారు. కుర్చీ వేసుకుని ఎస్ఎల్ బీసీ సొరంగం పూర్తి చేస్తామని చెప్పిన కేసీఆర్ ఏనాడూ ఆ ప్రాజెక్టును పట్టించు కోలేదని చెప్పారు. కాళేశ్వరం కంటే ఏడాది ముందు మొదలు పెట్టిన డిండి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కుంగి పోయిందన్నారు. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో కుమ్మక్కై దక్షిణ తెలంగాణను సీఎం కేసీఆర్ నాశనం చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ తర్వాత నల్గొండలో మీటింగ్ పెడితే ప్రజల్లో కేసీఆర్‌పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు. నల్గొండకు కేసీఆర్ వస్తే ప్రజలు తిరగబడి తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. బస్సులో వస్తే రోడ్లపై ఆపి కొడతారని.. మిలిట్రీను తెచ్చుకున్నా సరే.. కేసీఆర్‌కు ప్రజల చేతిలో పరభావం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ ప్రజలకు చేసిన మోసాలకు కేసీఆర్, హరీష్ రావు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ చేసింది మామూలు మోసం కాదని..జిల్లాకు జరిగిన అన్యాయం తలచుకుంటేనే తన రక్తం మరిగిపోతోందన్నారు. ఒక్కో ఎమ్మెల్యేను 50, 60 వేల ఓట్లతో ఓడించినా బుద్ధి రాలేదా..? అని ప్రశ్నించారు. చీఫ్ ఇంజనీర్ అయిన కేసీఆర్ ప్రాజెక్టులు ఆగం చేశారని ఆరోపించారు. కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించిందే బీఆర్ఎస్, కేసీఆర్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అంటేనే బొందల పార్టీ అని ఎద్దేవా చేశారు. నల్గొండ, భువనగిరి రెండు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ రాదన్నారు. మూట ముల్లె రెడీ చేసుకుని దుబాయ్ వెళ్లేందుకు కేసీఆర్ స్పెషల్ ÷÷–లట్ రెడీ చేసుకున్నారని సెటైర్లు వేశారు.తెలంగాణలో నీటి ప్రాజెక్టుల విషయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. కేఆర్ఎంబీకు కాంగ్రెస్ ప్రాజెక్టులను అప్పగించిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కేసీఆర్ నీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని ఆదివారం నాడు సీఎం రేవంత్ రెడ్డి సమావేశంలో నిప్పులు చెరిగారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏపీకు మేలు జరిగేలా చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గులాబీ పార్టీ నేతలు ప్రతి ఆరోపణలు చేశారు.

## అసెంబ్లీలో ఇక జలయుద్ధం

- సిద్ధం అవుతున్న అధికార విపక్షాలు
- కాంగ్రెస్ సవాళ్లపై ఘాటుగానే స్పందించిన బిఆర్ఎస్
- తగు విధంగా సమాధానం ఇస్తామన్న హరీష్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణలో రాజకీయాలు క్రమంగా వెక్కనున్నాయి. అధికార, విపక్షాల మధ్య జల జగడం రాజుకునే అవకాశం ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో జలయుద్ధం జరిగేలా ఉంది. సిఎం రేంవత్ రెడ్డి జలదోపిడీపై సవాళ్లు విసిరారు. చర్చకు సిద్ధం అని ప్రకటించారు. ఇందుకుమాజీమంత్రి హరీష్‌రావు కూడా సై అన్నారు. అసెంబ్లీలో కడిగి పారేస్తామని హెచ్చరించారు. మొత్తంమీద ఈ అంశం రానున్న అసెంబ్లీలో వాడీవేడీ చర్చలకు, వాగ్వాదాలకు దారితీసే అవకాశం ఉంది. ఈ క్రమంలో కృష్ణా జలాలపై సై అంటే సై అంటున్నాయి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు. ప్రాజెక్టుల అప్పగింత, నీళ్ల కేటాయింపులపై అసెంబ్లీ వేదికగా బిగ్ ఫైట్‌కు సిద్ధం అయ్యాయి. ఈ రకంగా వచ్చే అసెంబ్లీ వేదికగా తెలంగాణలో మరోసారి జలయుద్ధానికి సిద్ధం అయ్యాయి అధికార, విపక్షాలు. కృష్ణా జలాలపై కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య వార్ ఆఫ్ వర్డ్స్ జరిగాయి. కేంద్రంతో లాలూచీ పడి ప్రాజెక్టులు అప్పగించారని బీఆర్ఎస్ విమర్శిస్తే.. అందుకు బీజం వేసిందే మీరంటూ.. స్వయంగా సీఎం రేవంతే కౌంటర్ ఇచ్చారు. 60 ఏళ్లలో జరగని అన్యాయం.. తెలంగాణకు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిందన్నారు. కేసీఆర్ హయాంలోనే.. ఏపీలో కొత్త ప్రాజెక్టులు వచ్చాయన్నారు సీఎం రేవంత్. పోతిరెడ్డిపాడు, మచ్చుమర్రి.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటివి కడుతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. కృష్ణా నీళ్లు శ్రీశైలం చేరకముందే.. తోడుకుపోయేలా ఏపీ సీఎం జగన్ ఎత్తులు వేస్తే.. ఇంటికి పిలిచి పంచభక్ష పరమాన్నాలతో భోజనాలు పెట్టారన్నారు రేవంత్. కేసీఆర్ ఇంట్లోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ జీవో తయారైందని ఆరోపించారు. ప్రాజెక్టుల అప్పగింతకు, 299 టీఎంసీల వాటాకు కేసీఆర్ అంగీకరించారని.. వీటిపై అసెంబ్లీ వేదికగా చర్చిద్దామని సవాల్ విసిరారు. రేవంత్ సవాల్‌కు స్పందించిన హరీష్‌రావు.. అసెంబ్లీలో దిమ్మతిరిగే సమాధానం ఇస్తామన్నారు. చర్చకు తాము సిద్ధమని.. కాంగ్రెస్ బండారం అసెంబ్లీలోనే బయట పెడతామన్నారు హరీష్. మామ అల్లుళ్లు కలిసి తెలంగాణకు అన్యాయం చేశారని కేసీఆర్, హరీష్‌రావుపై రేవంత్ విమర్శలు చేస్తే.. తెలంగాణకు అన్యాయం చేసే బిల్లు పెట్టిందే.. మీ మామ అంటూ హరీష్ కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ముందు కృష్ణా జలాల వివాదం తెలంగాణలోని అధికార–విపక్షాల అస్త్రంగా మారింది. తప్పు మీదంటే మీదని ఇప్పటికే మాటల తూటాలు పేలుతున్నాయి. అసెంబ్లీలోనే తేల్చుకుందాం అంటూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సవాళ్లు చేసుకున్నాయి. ఈ నెల 8 నుంచి జరిగే బ్జడెట్ సమావేశాల్లో.. కృష్ణా నీళ్లపై హాట్ హాట్ డిస్కషన్ జరిగే అవకాశం ఉంది.మరోవైపు కృష్ణా ప్రాజెక్టుల వివాదం, సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కృష్ణా నదీ జలాలపై రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరిని కేసీఆర్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు తప్పుబట్టారు. అలాగే తెలంగాణ కేబినెట్ తీసుకున్న పలు నిర్ణయాలను ఖండించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588